RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి


2లో

## మాతృభాషతో చదువు, ఉద్యోగాల అనుసంధానం

అప్పడే ఇంగ్లీష్ వ్యామోహం తగ్గతుంది

తూమాటి దోణప్ప వర్ధంతి కార్యక్రమంలో వెంకయ్య


2లో

## రాష్ట్రాల ఆర్థికమంత్రులతో చర్చించాకే శ్లాబులు

జిఎస్టీ శ్లాబులపై నిర్మలా సీతారామన్ వివరణ

ధరలు దిగివచ్చి..సామాన్యులకు మేలుచేస్తుందని వెల్లడి

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 3. సంచిక :348 ఆదివారం 07 సెప్టెంబర్ 2025 పేజీలు 8 వెల: రూ. 1.00 epaper.manasakshi.in


2లో

# ఫామ్‌హౌజ్‌లో కెసిఆర్ సుదీర్ఘ చర్చలు

కెటిఆర్, హరీష్ రావులతో మంతనాలు






# 'జన'పతి బప్పా మోరియా

**కనులపండువగా గణేశుడి నిమజ్జనం సచివాలయం సమీపంలో సాగుతున్న ఖైరతాబాద్ మహాగణపతి శోభాయాత్రను తిలకించేందుకు పోటెత్తిన భక్తులు**

**హైదరాబాద్: ,మనసాక్షి:**విఘ్నాధిపతి వినాయకుడు గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. 11 రోజుల పాటు పూజలు అందుకున్న గణేశుడి విగ్రహాల నిమజ్జనం శనివారం రాష్ట్రవ్యాప్తంగా భక్తిప్రపత్తుల నడుమ సాగింది. హైదరాబాద్ మహానగరంలో ఊరేగింపులతో సందడి నెలకొంది. ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్‌రోడ్డు, లోయర్ ట్యాంక్ బండ్, ఖైరతాబాద్ పరిసరాలు కిక్కిరిశాయి. మంత్రి పొన్నం ప్రభాకర్, డీజీపీ జితేందర్, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, కలెక్టర్ హరిచందన, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ కర్ణన్ హెలికాప్టర్‌లో నిమజ్జన ప్రక్రియను ఏరియల్ వ్యూ ద్వారాపర్యవేక్షించారు. హైదరాబాద్ లోని వివిధ ప్రాంతాల నుంచి నిమజ్జనానికి ట్యాంక్‌బండ్ చేరుకున్న గణనాథుల విగ్రహాలు మధ్యాహ్నామే బడా గణేశ్ నిమజ్జనం ఖైరతాబాద్ మహాగణపతిని మధ్యాహ్నం రెండుగంటల్లోపే నిమజ్జనం చేయించారు. విశ్వశాంతి స్ఫూర్తితో రూపొందించిన మహాశక్తి గణపతి శోభాయాత్ర ఉదయం 7.15 గంటలకు ప్రారంభమై లక్డీకాపుల్, టెలిఫోన్ భవన్, సచివాలయం, తెలుగుతల్లి ఫ్లైఓవర్ మార్గంలో మధ్యాహ్నం ఒంటిగంటకల్లా ఎన్టీఆర్ మార్గ్‌లోని క్రేన్ నంబరు 4 వద్దకు చేరుకుంది. భారీ క్రేన్ సాయంతో మహాగణపతిని మధ్యాహ్నం 1.45 గంటల ప్రాంతంలో గంగమ్మ ఒడికి చేర్చారు. బాలాపూర్ లడ్డూ రికార్డు ధర పలికింది. కర్మన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథ్‌గౌడ్ రూ.35 లక్షలకు దక్కించుకున్నారు. గతేడాది కంటే రూ.4.99 లక్షలు అధిక ధర పలకడం విశేషం.

రాష్ట్రవ్యాప్తంగా 1.6 లక్షల వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారని డీజీపీ డా.జితేందర్ పేర్కొన్నారు. శాంతిభద్రతల విభాగం అదనపు డీజీపీ మహేశ్‌భగవత్, ఐజీపీ ఎం.రమేశ్‌తో కలిసి నిమజ్జన ప్రక్రియను శనివారం డీజీపీ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శనివారం మధ్యాహ్నం నాటికి 80వేల విగ్రహాల నిమజ్జనం పూర్తయిందన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో విమోచన ఉత్సవాలు

**బర్కత్‌పుర:,మనసాక్షి:**తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాల్సిన భారాస, కాంగ్రెస్ ప్రభుత్వాలు విస్మరించడంతో మూడేళ్లుగా కేంద్ర ప్రభుత్వం ఉత్సవాలను నిర్వహిస్తోందని, ఈసారి కూడా ఈ నెల 17న తెలంగాణ విమోచన ఉత్సవాలను అట్టహాసంగా జరుపుతామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు వెల్లడించారు. శనివారం హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో తెలంగాణ విమోచన ఉత్సవాలకు సంబంధించి సన్నాహక సమావేశం నిర్వహించారు. 'కేంద్ర సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఈ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తాం. ముఖ్య అతిథులుగా కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో పాటు పలువురు కేంద్ర మంత్రులు, మహారాష్ట్రకు చెందిన మంత్రులు హాజరవుతారు. తెలంగాణ స్వాతంత్ర్య పోరాట యోధుల గాథలు, ఉద్యమ చరిత్రను వివరిస్తూ ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేస్తున్నాం. పరేడ్ గ్రౌండ్ సమీపంలోని కంటోన్మెంట్ పార్కులో మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ చేస్తాం" అని రామచందర్‌రావు వెల్లడించారు. సమావేశంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బంగారు శ్రుతి, కాసం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.



## కమిషన్లు రావనే పేదలకు ఇళ్లు కట్టలేదు

కాళేశ్వరంతో కమిషన్లు లాగారు

రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసారు

మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు


2లో



## యూరియాపై ప్రభుత్వ తీరు

# అనుమానాస్పదం

**ప్రజల్లో కాంగ్రెస్ పట్ల పూర్తి వ్యతిరేకత మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు**



**నిజామాబాద్: ,మనసాక్షి:**యూరియా సంక్షోభంపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు దారితీస్తోందని మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. పంటల కొనుగోళ్లకు, ఆ తర్వాత వాటికి ఇవ్వాల్సిన బోనస్‌ను ఎగగొట్టాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే యూరియా సరఫరా చేయడం లేదని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగం, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంత దుర్మార్గమైన ఆలోచన ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం 21 నెలల్లోనే ప్రజల నుంచి సంపూర్ణ వ్యతిరేకతను మూటగట్టుకుందని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. హామీల వైఫల్యం, నమ్మకద్రోహం ఒక కారణం అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటల తీరు, వ్యవహార శైలి మరో ప్రధాన కారణమని పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పరిపాలనపై దృష్టి పెట్టకుండా ప్రతిక్షణం కెసిఆర్ పేరు తలుచుకుంటూ అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో జరిగిన ఫిరాయింపులపై సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని, త్వరలో రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని వేముల అన్నారు. స్పీకర్ లేదా ఫిరాయింపుదారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాబోయే ఆరు నెలల కాలంలో ఉప ఎన్నికలు వస్తాయని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే మరోసారి సుప్రీంకోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. గట్టుదాటిన వారి పదవులు  పోయే వరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్‌లో ఉన్న ప్రతి కార్యకర్త గర్వంగా చెప్పుకునేలా పరిస్థితి రాబోతోందని అన్నారు. ప్రభుత్వాన్ని నడపడం చేతగాక, గత ప్రభుత్వం అప్పులు చేసిందని కాంగ్రెస్ అబద్ధాలు చెబుతోందని వేముల మండిపడ్డారు. గత ప్రభుత్వం కేవలం రూ. 2.80 లక్షల కోట్ల అప్పు మాత్రమే చేసిందని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని తెలిపారు. అయితే, ఈ 21 నెలల కాలంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 2.20 లక్షల కోట్ల పైగా అప్పులు చేసిందని, ఆ అప్పుతో ఏ ఒక్క సంక్షేమ పథకం లేదా అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని విమర్శించారు. గత ప్రభుత్వం సంవత్సరానికి రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తే, ఈ ప్రభుత్వం నెలకు రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తోందని ఆరోపించారు.


2లో

## ట్రంప్‌కు మోడీ మరో షాక్?

ఐక్యరాజ్యసమితి సమావేశాలకు దూరం

# ఫామ్‌హౌజ్‌లో కెసిఆర్ సుదీర్ఘ చర్చలు

గజ్వేల్: భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి

హరీశ్‌రావు సమావేశమయ్యారు. ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌కు వెళ్లి ఆయనతో ప్రత్యేకంగా భేటీ- అయ్యారు. ఇప్పటికే కేటీఆర్ సహా పలువురు పార్టీ ప్రముఖులు అక్కడ ఉన్నారు. ఇటీవల అసెంబ్లీలో చోటు-చేసుకున్న పరిణామాలు, కాళేశ్వరంపై దర్యాప్తును సీబీఐకి అప్పగించడం, ఎమ్మెల్సీ పదవికి, భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కవిత రాజీనామా చేయడం తదితర అంశాలపై వీరు చర్చించినట్లు- తెలుస్తోంది. ఎర్రవల్లిలోని మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో సుదీర్ఘంగా చర్చలు కొనసాగాయి. మాజీ మంత్రులు కేటీ-ఆర్, హరీష్ రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ భేటీ- అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో



తాజా రాజకీయ పరిస్థితులపై చర్చిస్తున్నట్లు- తెలుస్తోంది. హరీష్ రావుపై మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై ఆసక్తికర చర్చ జరుగుతున్నట్లు- సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐకి ప్రభుత్వం అప్పగించిన విషయంపై ఆదివారం కూడా సమావేశాలు కొనసాగే అవకాశం ఉంది. కొద్దిసేపటి క్రితమే.. ఫామ్ హౌస్ నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లినట్లు- సమాచారం. అయితే.. ఫామ్ హౌస్‌లోనే హరీష్ రావు, కేటీఆర్ ఉండనున్నట్లు- తెలుస్తోంది. ఈ మేరకు రేపటి సమావేశాల తరువాత మీడియా సమావేశం లేదా ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. అయితే మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై తాజాగా మాజీ మంత్రి హరీష్ రావు స్పందించిన విషయం తెలిసిందే. తన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తన నిబద్ధత అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. ప్రజల ఆకాంక్షల మేరకే పనిచేయాల్సిన బాధ్యత తనపై ఉందని నొక్కిచెప్పారు. తెలంగాణ అభివృద్ధిలో ఓ కార్యకర్తలాగా తాను పాతికేళ్లు పనిచేశానని వ్యాఖ్యానించారు.

తనపై, పార్టీపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనపై చేసిన ఆరోపణలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని పేర్కొన్నారు. తనపై దిగజారుడు రాజకీయాలు మంచిది కాదని హరీష్‌రావు హితవు పలికారు. ఈ నేపథ్యంలో ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో నిర్వహిస్తున్న సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే సమావేశాల అనంతరం బీఆర్ఎస్ ఎలాంటి ప్రకటన చేస్తోంది అనే దానిపై సర్వాత్ర ఉత్కంఠ నెలకొంది.

## జీహెచ్ఎంసీ కీలక నిర్ణయం.. ఏకంగా 11 లక్షల మందికి..



హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఒక్కరు, ఇద్దరు కాదు ఏకంగా 11 లక్షల మందికి దసరా పండుగ కానుక ఇచ్చేందుకు రెడీ అవుతోంది. ఆడపడుచులకు దసరా పండుగ కానుకతో పాటుగా.. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించేలా కార్యక్రమాలు రూపొందిస్తుంది. ఇంతకు జీహెచ్ఎంసీ ఏం చేయ బోతుంది అంటే.. ఈ సంవత్సరం నిర్వహించబోయే బతుకమ్మ ఉత్సవాలను గిన్నిస్ బుక్ రికార్డుల్లోకి ఎక్కించడమే లక్ష్యంగా జీహెచ్ఎంసీ ఏర్పాట్లు చేస్తోంది.

ఈ సంవత్సరం బతుకమ్మ ఉత్సవాలను భారీ ఎత్తున నిర్వహించేందుకు జీహెచ్ఎంసీ రెడీ అవుతోంది. దీనిలో భాగంగా ఏకంగా 11 లక్షల మందితో బతుకమ్మ సంబు రాలు నిర్వహించబోతుంది. అలానే వీరందరికి బతుకమ్మ చీరలను కూడా పంపిణీ చేయనున్నారు.

ఈక్రమంలో జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న 11 లక్షల మంది స్వయం సహాయక సభ్యులకు పంపిణీ చేయడం కోసం సర్కార్ 11 లక్షల బతుకమ్మ చీరలను కేటాయించనుంది.

బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం కోసం సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లను ఇన్‌ఛార్జ్‌లుగా నియమించబోతు న్నారని తెలుస్తోంది. ఇప్పటి వరకు కేరళలో నిర్వహించే ఓనం పండుగ మాత్రమే ఇలాంటి రికార్డు క్రియేట్ చేయగా.. ఈసారి బతుకమ్మ ఉత్సవాలతో ఆ రికార్డును బ్రేక్ చేసేందుకు జీహెచ్ఎంసీ రెడీ అయినట్లు తెలుస్తోంది. ఈ నెల 21 నుంచి బతుకమ్మ ఉత్సవాలు, నవరాత్రులు మొదలవుతున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో సెప్టెంబర్ 27న సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ కార్నివాల్ ఉత్సవాలు నిర్వహించబోతున్నారు. ఆ మరుసటి రోజు అనగా సెప్టెంబర్ 28న ఎల్బీ స్టేడియంలో బతుకమ్మ గిన్నిస్ వరల్డ్ రికార్డు కార్యక్రమం నిర్వహిస్తారు. 11 లక్షల మంది ఈ వేడుకలో పాల్గొంటారు. ఆ తర్వాత సెప్టెంబర్ 29న పీపుల్స్ ప్లాజా వద్ద ఉత్తమ బతుకమ్మ పోటీలు నిర్వహించబోతు న్నారు. అలానే సెప్టెంబర్ 30వ తేదీన ట్యాంక్‌బండ్ వద్ద అంగరంగ వైభవంగా పూల పండుగ నిర్వహించనున్నారు.

## డబుల్ లైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్..

భద్రాచలం: రైల్వే శాఖ తీసుకున్న ఒక్క నిర్ణయంతో రాష్ట్రంలోని ఆరు రైల్వే స్టేషన్లకు ఉన్న సింగిల్ లైన్ కష్టాలు తొలగిపోనున్నాయి. ఇంతకు ఆ నిర్ణయం ఏంటి అంటే... భద్రాచలం రోడ్డు, డోర్నకల్ మధ్య డబుల్ లైన్ నిర్మాణానికి కేంద్రం తాజాగా ఆమోదం తెలిపింది. ఇందుకు కావాల్సిన భూమిని సేకరించేందుకు గాను తాజాగా గెజిట్ విడుదల చేసింది. ఈక్రమంలో ఆరు గ్రామాల పరిధిలో 32 ఎకరాలకు పైగా భూమిని సేకరించనున్నారు. ఈ రైల్వే లైన్ విస్తరణ కోసం కేంద్రం ప్రభుత్వం 770 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేయనుంది. భూసేకరణ నిర్ణయంతో.. భద్రాచలం రోడ్డు-డోర్నకల్ మార్గాల మధ్య డబుల్ లైన్ నిర్మాణానికి అడుగులు ముందుకు పడినట్లు అయ్యింది. ఈ డబ్లింగ్ ప్రక్రియ పూర్తయితే.. ఈ మార్గంలోని ఆరు రైల్వేస్టేషన్లకు సంబంధించి 54.53 కిలోమీట్ల పరిధిలో సింగిల్ లైన్ కష్టాలు తప్పనున్నాయి. ఇందుకోసం ఖమ్మం, సింగరేణి మండలంలోని 6 గ్రామాల పరిధిలో 355 మంది రైతుల వద్ద నుంచి 32.03 ఎకరాల భూమిని సేకరించేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ ప్రక్రియ పూర్తయితే త్వరలోనే ఈ పనులు పట్టాలెక్కుతాయి.



**డబుల్ లైన్ నిర్మాణంతో కలిగే లాభాలు..**

భద్రాచలం, డోర్నకల్ మధ్య డబుల్ లైన్ నిర్మాణం కార్యరూపం దాల్చితే ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలు మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఈ మార్గంలో 3 ఎక్స్‌ప్రెస్‌లు, సుమారు 14 గూడ్స్ రైళ్లు పరుగులు తీస్తున్నాయి. అయితే ప్రయాణికులతో పాటు సరుకు రవాణాకు ఇవి సరిపోవడం లేదు. ఈక్రమంలో ఈ మార్గంలో డబుల్ లైన్ నిర్మాణం జరిగితే.. సికింద్రాబాద్, విజయవాడ, బలార్ష ప్రాంతాలకు మరిన్ని గూడ్స్, ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడిపేందుకు అవకాశం లభిస్తుంది. ఈ డబ్లింగ్‌కు అనుమతి రావడానికి ముఖ్య కారణం నల్గొండ జిల్లా దామరచర్లలోని సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్. దీనికి కావాల్సిన బొగ్గును మణుగూరు, కొత్తగూడెం వంటి ప్రాంతాల్లోని గనుల నుంచి డోర్నకల్ జంక్షన్ మీదుగా రవాణా చేస్తారు. ఇందుకు డబ్లింగ్ లైన్ తప్పనిసరి అని రైల్వే శాఖ గుర్తించడంతో.. దీని నిర్మాణానికి ఆమోదం లభించింది.

ఈ డబుల్ లైన్ నిర్మాణం జరిగితే.. పలు ప్రాంతాల నుంచి ఖమ్మం భద్రాచలం రామయ్య దర్శనానికి వచ్చే భక్తులకు తిప్పలు తప్పుతాయి. ఈ లైన్ అందుబాటులోకి వస్తే.. సికింద్రాబాద్, విజయవాడ, బెళగావి వైపు నుంచి రాముల వారి దర్శనానికి రైలు ప్రయాణం అందుబాటు లోకి రావడంతో.. భక్తుల సంఖ్య పెరుగుతుంది. అలానే భద్రాచలం కూడా పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుంది. డబుల్ లైన్ వల్ల రైళ్ల ఆలస్యం తగ్గి.. ప్రయాణ సమయం కలిసి రావడంతోపాటుగా రవాణా ఖర్చులు కూడా తగ్గుతాయి. రైళ్ల రాకపోకలు పెరిగితే స్థానికంగా వ్యాపారాలు, వసతులు, ఇతర సర్వీసులు పెరిగి..

## వేల రూపాయలు ఖర్చు అయ్యే వైద్య పరీక్షలన్ని అక్కడ ఫ్రీగా చేస్తారు



హైదరాబాద్: నేటి కాలంలో మనుషులు భయపడేది రోగాలు, వాటికి అయ్యే వైద్య ఖర్చుల గురించే. ఎంత చిన్న అనారోగ్య సమస్యతో ఆస్పత్రికి వెళ్లినా సరే.. రకరకాల టెస్టులు రాసి.. వేల రూపా యలు లాగుతాయి కొన్ని ప్రైవేటు ఆస్పత్రులు. అదే ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరిగా పట్టించుకోరు అనే అపోహలో ఉండి పోతారు. అయితే చాలా మంది ప్రభుత్వ.. అందునా నగరంలో ఉండే గవర్నమెంట్ ఆస్పత్రుల్లో ఉండే అనేక సౌలభ్యాలు గురించి తెలిసి ఉండదు. వీటిల్లో ముఖ్యమైంది మెడికల్ టెస్టులు. బయట వేలు, వందల రూపాయలు ఖర్చు చేసి చేయించుకునే చాలా వరకు పరీక్షలను ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా చేస్తారు. అయితే జనాలకు ఇది తెలియక బయట ల్యాబ్స్, ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లి భారీగా ఖర్చు చేస్తుంటారు. దాదాపు 40 రకాల పరీక్షలను ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా నిర్వహిస్తారు.

చిన్నచిన్న ఆరోగ్య సమస్యలు, పరీక్షలు వంటి వాటికి ప్రైవేటు, పెద్దపెద్ద డయోగ్నోస్టిక్ కేంద్రాల కు వెళ్లి వేల రూపాయలు ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు. వీటన్నింటిని ప్రభుత్వ ఆస్పత్రు ల్లో ఉచితంగానే చేస్తారు. మీకు సమీపంలో ఉన్న ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలకు వెళ్లి.. ఒకసారి అక్కడ వైద్యులను కలిస్తే చాలు. మీకు వైద్యులు సూచించిన పలురకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలను ఇక్కడ ఫ్రీగా చేస్తారు. ఇక్కడ దాపు 40 రకాలపైనే పరీక్షల్ని ఫ్రీగా చేస్తున్నారు.

ఈ కేంద్రాల్లో ప్రతి రోజు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం వరకు శాంపిళ్లు కలెక్ట్ చేసుకుంటారు. మధ్యాహ్నం తర్వాత వాటిని నారాయణగూడలోని ప్రభుత్వ డయోగ్నోస్టిక్ సెంటర్‌కి పంపిస్తారు. ఆ తర్వాత శాంపిళ్ల మీద పేర్కొన్న టెస్టులను చేస్తారు. రిపోర్టుల్ని మీ ఫోన్ నంబరుకు పంపిస్తారు. అయితే కొన్ని టెస్టుల ఫలితాలు రావాలంటే.. 16-24 గంటల సమయం పడితే.. యూరిన్ ఇతర టెస్టుల ఫలితాలకు 2 రోజుల వరకు సమయం తీసుకుంటారు. అలానే ఇక్కడ డాక్టర్ల కన్సల్టెంట్ సేవలు, మందులూ కూడా ఉచితంగానే ఇస్తారు. వీటితో పాటుగా ఇన్‌పేషంట్లకు ఫ్రీగా సెలైన్ పెడతారు. వీరికి రోజువారీ వైద్యుల పర్యవేక్షణ ఉచితం. నగరంలోని పలు బస్తీ దవాఖా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రభుత్వం .

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు భారీ శుభవార్త..

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం కొత్త సౌకర్యం కల్పించింది. ఇకపై అధికారులు ఫొటోలు తీయకుండానే, లబ్ధిదారులే యాప్ ద్వారా ఇళ్ల చిత్రాలు అప్లోడ్ చేసే అవకాశాన్ని కల్పించారు. ఆ ఫొటోల ఆధారంగా బిల్లులు విడుదల చేస్తారు. ఈ విధానం వల్ల ఆలస్యం తగ్గి, లబ్ధిదారులకు సకాలంలో ఆర్థిక సహాయం అందుతుంది. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు దశలవారీగా నిధులు అందనున్న విషయం తెలిసిందే. ఈ కొత్త పద్ధతి పారదర్శకతను పెంచడమే కాకుండా, గ్రామీణ కుటుంబాల భాగస్వామ్యాన్ని కూడా పెంచుతుంది.

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు గృహ భద్రత కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. గతంలో లబ్ధిదారులు ఇళ్లు నిర్మించిన తర్వాత బిల్లులు రావడంలో ఆలస్యం ఎదుర్కొనడం సాధారణమైంది. దీనికి కారణం అధికారులు స్వయంగా స్థలానికి వెళ్లి ఇళ్ల ఫొటోలు తీసి నివేదిక పంపడంలో ఆలస్యం కావడం.ఇప్పుడు ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ వీపీ గౌతం ప్రకటన ప్రకారం.. ఇకపై లబ్ధిదారులే తమ ఇందిరమ్మ ఇళ్ల ఫొటోలు నేరుగా ప్రత్యేక యాప్‌లో అప్లోడ్ చేసే సౌకర్యం పొందను న్నారు. ఆ ఫొటోలు ఆధారంగా వెంటనే బిల్లులు విడుదల చేయబడతాయి. దీంతో ఎవరూ అధి కారులపై ఆధారపడాల్సిన అవసరం ఉండ దు. సమయానికి సాయం అందుతుంది. మొదటి దశలో ముగ్గులు పోసి.. బేస్ మట్టం వరకు లేపిన తర్వాత డబ్బులు జమ చేస్తారు. ఆ తర్వాత గోడలు కట్టిన తర్వాత ఫొటోలు పంపితే మొదటి వాయిదా వస్తుంది. మూడో దశలో పైకప్పు పూర్తయిన తర్వాత మరో విడత విడుదల అవుతుంది. చివరగా ఇంటి పనులు ముగిసిన తర్వాత తుది బిల్లు వస్తుంది. ఈ విధానంతో లబ్ధిదారులకు పారదర్శకతతో పాటు వేగవంతమైన ఆర్థిక సహాయం లభిస్తుంది.

## ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జనం.. ఈ ప్రత్యేకతలు తెలుసా..



ఖైరతాబాద్: గణేషుడు అంటే రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాక.. దేశవ్యాప్తంగా కూడా ఎంతో ఫేమస్. 71 ఏళ్ల చరిత్ర కలిగిన ఖైరతాబాద్ వినాయకుడు ఈ ఏడాది శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చి.. నవరాత్రులు పూజలు అందుకున్నారు. 69 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో భక్తులను ఆకర్షించారు. వినాయక చవితి ప్రారంభం నుంచి గురువారం అర్ధరాత్రి వరకు ఖైరతాబాద్ గణేషుడి దర్శనానికి అనుమతించారు. లక్షల మంది భక్తులు బడా గణపతిని దర్శించుకున్నారు. నేడు అనగా శుక్రవారం నుంచి ఖైరతాబాద్ వినాయకుడి దర్శనానికి ఎవరికి అనుమతి లేదు. కారణం నిమజ్జనం ఏర్పాట్లు మొదలు కావడమే.

బడా గణేశుడిని నిమజ్జనం కోసం విజయవాడ నుండి భారీ టస్కర్ వచ్చింది. శనివారం ఉదయం విగ్రహాన్ని పోలీసులకు అప్పగిస్తారు. నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా ఖైరతాబాద్ నుంచి హుస్సేన్‌సాగర్ వరకు శోభాయాత్ర నిర్వహిస్తారు. బడా గణేషుడి నిమజ్జన శోభాయాత్ర కోసం నగరవాసులతో పాటుగా.. రెండు తెలుగు రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక బడా గణేషుడి నిమిజ్జన కార్యక్రమంలో భాగంగా ఆయనని ప్రతిష్టించిన చోటు నుంచి హుస్సేన్ సాగర్ తీరంలోని ఆరో నంబర్ క్రేన్ వద్దకు తరలిస్తారు. ఇందుకోసం విజయవాడ నుంచి భారీ టస్కర్‌ని తీసుకువచ్చారు. దీన్ని బడా వినాయకుడి ఎదుట నిలిపి వెల్డింగ్ పనులు మొదలుపెట్టారు.

ఈ టస్కర్ రెండు రోజుల క్రితమే విజయవాడ నుంచి హైదరాబాద్ బయలుదేరి... బుధవారం తెల్లవారుజామున ఖైరతాబాద్ చేరుకుంది. నగరవాసులు దీని గురించి తెలుసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ టస్కర్ ప్రత్యేకత ఏమిటంటే ఇది 100 టన్నుల బరువును కూడా సులువుగా మోయగలదు. ఖైరతాబాద్ గణేశుడు 40 నుంచి 50 టన్నుల బరువు ఉంటాడు. ఇంత భారీ విగ్రహాన్ని సాధారణ ట్రక్కులపై తరలించడం అసాధ్యం. అందుకే బడా గణపతి నిమజ్జనం కోసం 100 టన్నుల బరువును మోయగల టస్కర్‌ను రప్పించారు. దీని పొడవు 75 అడుగులు, వెడల్పు 11 అడుగులు. దీనికి 26 చక్రాలు ఉన్నాయి.

**క్రేన్ కూడా చాలా ప్రత్యేకం..**

బడా వినాయకుడి నిమజ్జనం కోసం వినియోగించే క్రేన్ కూడా చాలా ప్రత్యేకమైనది. 50 టన్నుల బరువున్న ఖైరతాబాద్ గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేసే క్రేన్ 100 టన్నుల సామర్థ్యం కలిగి ఉంటుంది. అంటే, ఇది బడా గణేష్ విగ్రహాన్ని అవలీలగా ఎత్తి నీటిలో నిమజ్జనం చేయగలదన్నమాట. దీని ఎత్తు 60-70 అడుగుల పైగా ఉంటుంది. కాబట్టి విగ్రహాన్ని హుస్సేన్ సాగర్‌లో సురక్షితంగా నిమజ్జనం చేయవచ్చు. ఈ క్రేన్‌లు సాధారణంగా హైడ్రాలిక్ టెలిస్కోపిక్ బూమ్ క్రేన్‌లు. వీటిని భారీ బరువులను ఎత్తడానికి ఉపయోగిస్తారు. టస్కర్‌పై వెల్డింగ్ పనులు చేయడానికి 20 మంది పనిచేస్తున్నారు. ఒకవైపు దర్శనం జరుగుతుండగానే మరోవైపు టస్కర్‌పై విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు వెల్డింగ్ పనులు చేస్తున్నారు. విగ్రహాన్ని సురక్షితంగా అమర్చేందుకు ఐరన్ స్తంభాలతో బేస్ ఏర్పాటు చేస్తున్నారు. శుక్రవారం అర్ధరాత్రి గణపతి మండపం చుట్టూ ఉన్న షెడ్ తొలగిస్తారు. రాత్రి 12 గంటలకు కలశ పూజ చేస్తారు. ఆ తర్వాత విగ్రహాన్ని శోభాయాత్రకు సిద్ధం చేస్తారు.

రాత్రి ఒంటి గంట ప్రాంతంలో బడా గణపతిని టస్కర్ మీదకు ఎక్కిస్తారు. మూడు గంటల పాటు సపోర్టింగ్ వెల్డింగ్ పనులు చేస్తారు. అనంతరం శనివారం ఉదయం ఖైరతాబాద్ వినాయకుడిని పోలీసులకు అప్పగిస్తారు. ఖైరతాబాద్ నుంచి నిమజ్జన పాయింట్ వరకు అంటే.. టెలిఫోన్ భవన్, సెక్రటేరియేట్, ఎన్‌టీఆర్ మార్గ్ మీదుగా 2.5 కిలోమీటర్ల మేర శోభాయాత్ర నిర్వహిస్తారు. బడా గణేశుడి చుట్టూ ఉన్నఇతద దేవి విగ్రహాలను తరలించడానికి హైదరాబాద్‌కు చెందిన మరో ట్రక్‌ను ఉపయోగిస్తారు.





## మాతృభాషతోచదువు, ఉద్యోగాల అనుసంధానం

విజయవాడ,: చదువు, ఉద్యోగాలను మాతృభాషతో అనుసంధానం చేసే దిశగా ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ముందుకు కదలాలని, అప్పుడే ఇంగ్లీషుపై వ్యామోహం పోతుందని పూర్వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. తద్వారా మన మాతృభాషను పరిరక్షించుకుని, ముందుతరాలకు సగర్వంగా అందించడం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఆచార్య తూమాటి దొణప్ప 30వ వర్ధంతి సందర్భంగా విజయవాడలోని పీబీ సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో 'విశిష్ట తెలుగు దిగ్దర్శనం' పుస్తకాన్ని వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. పుస్తక రూపకర్తలైన చెన్నపురి తెలుగు అకాడమీ సభ్యులు తూమాటి సంజీవరావు, తిరునగరి భాస్కర్‌తో పాటు- పుస్తకంలోని వ్యాసాలు అందించిన రచయితలకు అభినందనలు తెలిపారు. మన జీవన విధానంలో మాతృభాష ఆయువుపట్టు- అని.. తెలుగు సంప్రదాయాలను పునరుజ్జీవం చేయాలని పిలుపునిచ్చారు. జానపద సాహిత్యం మొదలుకుని, తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి తదితర విభాగాల్లో ఆచార్య దొణప్ప చేసిన కృషి మహోన్నతమైందని... సాహితీ సవ్యసాచిగా, సాహితీ కృషీవలుడిగా పేరు పొందారన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం తొలి ఉపకులపతిగా దొణప్పని నియమించిన సందర్భంలో తాను అప్పటి సీఎం ఎన్టీఆర్‌ను ఓ మంచి నిర్ణయం తీసుకున్నారని అభినందించానని వెంకయ్యనాయుడు గుర్తు చేసుకున్నారు. ఎంతో మంది మహనీయుల కృషి ఫలితంగా... కేంద్ర ప్రభుత్వం తెలుగుకు ప్రాచీన హోదా ఇచ్చినా, తెలుగు వెలుగులు భావితరాలకు అందకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాచీన తెలుగు హోదా ఫలాలు భవిష్యత్ తరాలకు అందేందుకు తెలుగు వారంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## రాష్ట్రాల ఆర్థికమంత్రులతో చర్చించాకే శ్లాబులు

న్యూఢిల్లీ: జిఎస్‌టి శ్లాబులు 5, 12,18, 28 శాతంగా ఉండేవి. అయితే ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్టుగా ఈ శ్లాబుల విధానం బిజెపి నిర్ణయం కాదని, రాష్ట్ర ఆర్థిక మంత్రుల సాధికార కమిటీ- తీసుకున్నదని శనివారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నాలుగు శ్లాబుల విధానంపై ప్రతిపక్ష పార్టీలు దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆమె శనివారం అన్నారు. నాలుగు శ్లాబుల విధానం కాస్తా.. తాజాగా జరిగిన జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో 5, 18 శాతం శ్లాబులకి తగ్గిస్తూ.. గతంలో ఉన్న 12, 28 శాతం శ్లాబులను తొలగిస్తూ ఈ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. ఈ శ్లాబులు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానుంది. తాజాగా ఈ విషయంపై నిర్మలా సీతారామన్ పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'సామాన్యులపై దృష్టిసారించి సంస్కరణలు చేపట్టాము. సామాన్యుడు వినియోగించే వస్తువులపై విధించే పన్నుపై సమీక్షించాము. ఈ సంస్కరణల వల్ల రేట్లు- బాగా తగ్గనున్నాయి' అని ఆమె అన్నారు. ఇకపోతే జీఎస్టీ లో సంస్కరణలకు మద్దతు తెలిపినందుకు అన్ని రాష్ట్రాలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులకు లేఖ రాసినట్లు- చెప్పారు. పన్ను రేట్లను సవరించాలనే దానిపై రాష్ట్రాలు అభిప్రాయాలు చెప్పినప్పటికీ.. అవన్నీ సామాన్యుడికి ప్రయోజనం కలిగించేవేనని అన్నారు. జీఎస్టీ కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రజలకు ఎంతో దోహదపడతాయన్నారు. జీఎస్టీ రేట్లలో మార్పునకు మద్దతు తెలియ జేసినందుకు ప్రతి ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు తెలియజేశా. ఎన్ని తీవ్రమైన చర్చలు, వాదనలైనా చేయవచ్చు. చివరకు జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలతో దేశ ప్రజలకు ఉపశమనం కలిగింది. ఇందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ లేఖ రాశానని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. సామాన్యులకు ప్రయోజనం చేకూర్చే సవరణలే ఉన్నాయని, వీటికి వ్యతిరేకంగా మాట్లాడే అవకాశమే లేదన్నారు. దేశ ప్రయోజనాల కోసం అందరూ ఒక్కతాటిపైకి రావడం సంతోషకర విషయమన్నారు.రేట్ల తగ్గింపుపై రాష్ట్రాలు ఎప్పుడూ అనుకూలంగానే ఉంటాయని, అయితే, వారి ఆందోళనంతా రాబడిలో కోతపైనే ఉంటుందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. తాజా తగ్గింపుతో రాష్ట్రాలకే కాకుండా కేంద్రం కూడా ఆదాయం కోల్పోతుందన్న విషయం వారికి చెప్పాను. రేట్లు- తగ్గితే ప్రజలు కొనుగోలు చేస్తారు. తద్వారా కోల్పోయిన ఆదాయాన్ని ప్రభుత్వాలు భర్తీ చేసుకోవచ్చు. ఈ విషయంతోనే ఏకాభిప్రాయం కుదిరిందని కేంద్ర మంత్రి వివరించారు. ఇదిలాఉంటే, ఇటీవల తీసుకున్న జీఎస్‌టీ- కొత్త రేట్లు- సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్న విషయం తెలిసిందే.

## కమిషన్లు రావనే పేదలకు ఇళ్లు కట్టలేదు

వనపర్తి: కల్వకుంట్ల కుటుంబం పదేళ్లలో భారీగా అవినీతికి పాల్పడిందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పేదలకు ఇళ్లు కడితే కమిషన్లు రావని కాళేశ్రం కట్టారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పుల భారం ప్రజలపై మోపిందని ఆక్షేపించారు. శనివారం వనపర్తి జిల్లాలోని పెద్దమందడి మండలం మంగంపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో

మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు తమ ప్రభుత్వం నెల నెల వడ్డీలు కడుతూనే.. అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడెడ్లలా ముందుకు తీసుకుపోతున్నామని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పేదవారిని ఓటు-బ్యాంకుగా మాత్రమే చూశారని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 7 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని.. పాత రేషన్ కార్డుల్లో 17 లక్షల మంది పేర్లను చేర్చామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సంవత్సరానికి రెండువేల డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చి ఉంటే అందరికీ ఇళ్లు వచ్చేవని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇళ్లు కడితే కమీషన్లు రావని తెలిసి మాజీ సీఎం కేసీఆర్ ఇళ్లను కట్టలేదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కడితే కమీషన్లు వస్తాయని తెలిసి ఆ ప్రాజెక్టును చేపట్టారని విమర్శించారు. కాళేశ్వరంలో కేసీఆర్ ప్రభుత్వం భారీగా అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. రాబోయే మూడు విడతల్లో ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిచ్చి ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.

## ట్రంప్‌కు మోడీ మరో షాక్?

### ఐక్యరాజ్యసమితి సమావేశాలకు దూరం



న్యూఢిల్లీ,: అమెరికా అధిక టారిఫ్‌ల వేళ భారత్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెలాఖరులో అమెరికాలో జరగనున్న ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరు కావాల్సి ఉన్న విషయం తెలిసిందే. అయితే, ఈ సమావేశాలకు మోదీ హాజరు కావడం లేదని తెలిసింది. ఆయనకు బదులు విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఈ సమావేశాల్లో ప్రసంగించనున్నట్లు తాజా సమాచారం. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. హై లెవల్ డిబేట్ మాత్రం సెప్టెంబర్ 23 నుంచి 29 వరకు జరగనున్నది. చర్చలో పాల్గొనే వక్తల జాబితాను తాజాగా యూఎన్ గత నెల రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. తొలుత బ్రెజిల్ చర్చను ప్రారంభిస్తుంది. ఆ తర్వాత అమెరికా మాట్లాడుతుంది. సెప్టెంబర్ 23వ

తేదీన యూఎన్జీఏ పోడియం నుంచి డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నేతలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సెప్టెంబర్ 26వ తేదీన ప్రధాని మోదీ ప్రసంగం ఉంటు-ందని ఆ జాబితాలో ఉంది. అదే రోజున ఇజ్రాయిల్, చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ నేతలు కూడా ప్రసంగిస్తారు. ఈ సమావేశాలకు ప్రధాని యూఎస్ వెళ్తారని అంతా భావించారు. ఈ పర్యటన సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇరుదేశాల మధ్య నెలకొన్న వాణిజ్య సమస్యల పరిష్కారానికి ట్రంప్-మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నాయి. అయితే, అనూహ్యంగా ఈ సమావేశాలకు మోదీ దూరంగా ఉన్నట్లు- తెలిసింది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# పత్తి రైతు నడ్డి విరుస్తున్న కేంద్రం

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 06 మనసాక్షి :-



ఆగస్టు 19 నుంచి సెప్టెంబర్ 30 వరకు పత్తిపై విదేశీ దిగుమతి సుంకాన్ని ఎత్తివేయడం వలన దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారత పత్తి రైతులకు తీరిన ద్రోహం తలపెట్టారని రైతు సంఘం నాయకులు బి రాము యాదగిరి ,జి దస్తప్ప విమర్శించారు.

శనివారం నారాయణపేట మండల పరిధిలోని కోటకొండ గ్రామంలో భగత్ సింగ్ చౌరస్తా లో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు .

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 15న స్వతంత్ర దినోత్సవం రోజు ప్రసంగిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతుల సంక్షేమాన్ని కాపాడుతామని, రైతులకు రక్షణ గోడగా నిలబడతానని గంభీరపు మాటలు చెప్పి మూడు రోజులకు తిరగకముందే ఆగస్టు 19 నుంచి సెప్టెంబర్ 30 వరకు విదేశీ పత్తిపై సుంకాలు ఎత్తివేస్తున్నట్లు ప్రకటించడం దారుణమని అన్నారు .11 శాతం విదేశీ పత్తిపై సుంకాలు ఎత్తివేయడం వలన ఇబ్బడి ,ముబ్బడిగా మన దేశ మార్కెట్లోకి అమెరికా ,ఆస్ట్రేలియా బ్రెజిల్, ఈజిప్ట్ తదితర దేశాల నుంచి వచ్చే పత్తితో భారతదేశ మార్కెట్లన్నీ నిండిపోతాయని దీనివల్ల దేశంలో పండించే పత్తి రైతులకు గిట్టుబాటు ధర అగమ్య గోచరంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పత్తి రైతు నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై రైతులంతా ఏకం కావాలని రైతు కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆందోళనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. స్వదేశీ ముద్దు విదేశీ వద్దు అని ఆకర్షణమైన నినాదాలు ఇవ్వడమే కాదు దానికి నిజమైన కార్యాచరణ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం నాయకులు హాజీ మలంగ్ తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు జీ దస్తప్ప , డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జి మల్లేష్ , వ్యవసాయకార్మిక సంఘం నాయకులు గ్రామంలోని రైతులు యువకులు తదితరులు పాల్గొన్నారు.


## గణనాథులకు ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు



శేరిలింగంపల్లి 06 సెప్టెంబర్ మన సాక్షి

శేవినాయక చవితి నవరాత్రి వేడుకల్లో భాగంగా శనివారం శేరిలింగంపల్లిలోని పలు డివిజన్ లలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గణనాథులను దర్శించుకున్నారు.ఈ మేరకు చందానగర్ డివిజన్ పరిధిలోని సిబిఆర్ ఎస్టేట్, కెఎస్ఆర్ ఎన్క్లేవ్ , ఫ్రెండ్స్ కాలనీ ,విద్యా నగర్, భవాని పురం, శంకర్ నగర్ కాలనీలలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి ,ఉప్పలపాటి శ్రీకాంత్ గార్ల తో కలిసి,మియాపూర్ డివిజన్ పరిధిలోని దత్త సాయి నగర్,ప్రగతి ఎన్క్లేవ్ కాలనీలలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి,గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల అపర్ణ సైబర్ స్కేప్ అపార్ట్మెంట్ , అపర్ణ జినీత్ అపార్ట్మెంట్ ,కృష్ణ కాలనీలలో,కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ఏ బ్లాక్ మరియు రాజరాజేశ్వరి కాలనీలలో,హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని భాను టౌన్ షిప్ లలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలలో ఎమ్మెల్యే గాంధీ కాలనీ వాసులతో కలిసి లంబోదరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మరియు కార్యకర్తలు ,భక్తులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు .

## అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



శేరిలింగంపల్లి 06 సెప్టెంబర్ మన సాక్షి

మాదాపూర్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం మోహన మురళి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ గురువు తిరునగరి లలిత శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గణేశా స్తుతి, వినరో భాగ్యము, సుధా బ్రహ్మ, పరమ పురుషుడు, బ్రహ్మమొక్కటే, జనుత శబ్దం, జగడపు, వినాయక కౌతం, శ్రీమన్నారాయణ, గరుడగమనా అంశాలను హితవి, మహతి, కౌశిక దుర్గ, శ్రీనిధి, చిన్మయి, అక్షిత, ప్రసూనా, సాయి సన్నిధి, ప్రణవ శ్రీ, జాహ్నవి, త్రిశిక, సంజన, పూజిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ఉమా శంకర్ , ప్రీతి ఆనంద రావు ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

## విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు
### కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి 06 సెప్టెంబర్ మన సాక్షి



గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాలను దర్శించుకుని ప్రత్యేక న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ వరాలను సిద్ధింప చేసే వరసిద్ధి వినాయక నవరాత్రి వేడుకలు ఉత్సాహానికి, ఉజ్వల సాంప్రదాయానికి ప్రతీక అని అన్నారు.ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలే కాకుండా సాంస్కృతిక ఐక్యతకు ప్రతీకలని గంగాధర్ రెడ్డి అన్నారు. యువత గణేశ మండపాల ద్వారా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.గణనాథుని ఆశీస్సులతో గచ్చిబౌలి డివిజన్ ప్రజలు అభివృద్ధి, శ్రేయస్సు సాధించాలని కోరుకున్నారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,స్థానిక నేతలు,భక్తులు,మహిళలు, పిల్లలు,కాలనీ వాసులు,కార్యకర్తలు,గణేష్ మండపాల నిర్వహకులు,గణేశ భక్తులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణించాలి
### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 06 మనసాక్షి :-






బాలికలు ఆరోగ్యం, స్వీయరక్షణకై మెళకువలు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ – జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బాలికలు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత , వ్యాయామంతో పాటు స్వీయ రక్షణకై మెళకువలు కలిగి ఉండాలన్నారు. పౌష్టికాహారంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. విద్యావకాశాలను సద్వినియోగం చేసుకొని, ఉన్నత లక్ష్యాలను నెరవేర్చుకుంటూ గమ్యాలను చేరుకోవడానికి దృఢ సంకల్పం కలిగి ఉండాలన్నారు. అమ్మాయిలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. ప్రతి ఒక్కరూ బాలికా విద్యపై ప్రత్యేక శ్రద్ధ, లింగ సమానత్వం , బాల్య వివాహాల నిర్మూలనకు బాధ్యతాయుతంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ మరియు జిల్లా సంక్షేమాధికారి (ఇంచార్జి) రాజేందర్ గౌడ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ. డా.శైలజ , గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ యాదమ్మ, మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ నర్సింహులు, జెండర్ స్పెషలిస్టులు అనిత, నరసింహ, భారతి, ప్రాజెక్టు అసోసియేట్ నరేష్, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ లక్ష్మీకాంత్, అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



వెల్దండ సెప్టెంబర్ 6 మన సాక్షి

వెల్దండ మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని శనివారం రోజు జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ గారు తనిఖీ చేసి కార్యాలయ రికార్డులు పరిశీలించి, పల్లె ప్రకృతి వనం నిర్వహణ గురించి ఆరాతీశారు. అనంతరం.. ఎంపీటీసీ, జెడ్పీటీసీ 2025 సంవత్సరానికి సంబంధించిన ఓటర్ల జాబితా మరియు పోలింగ్ స్టేషన్ల జాబితా వెల్దండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విడుదల చేశారు.

## గణేష్ నిమజ్జన బందోబస్తులో జిల్లా ఎస్పీ

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 06 మనసాక్షి :-



నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం గణేష్ నిమజ్జనం శోభయాత్ర సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పోలీస్ బందోబస్తును పర్యవేక్షించారు. జిల్లా కేంద్రంలోని మెయిన్ చౌక్ నుండి సరఫ్ బజార్, గుడ్ లక్ కమాన్, బహార్ పేట్, పల్లా హనుమాన్ దేవాలయం వరకు ఫుట్ పెట్రోలింగ్ చేస్తూ భద్రత ఏర్పాట్లను పరిశీలించి బందోస్తు సంబంధించి పోలీస్ అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇచ్చారు. గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, నిమజ్జన శోభ యాత్రకు వచ్చే భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని, విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సంయమానం పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎన్ లింగయ్య, సీఐ లు శివ శంకర్, సైదులు, ఎస్సై వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## శ్రీ శివ భక్త మార్కండేయ గణేష్ నిమజ్జనం

ధర్మారం, ఆగస్టు,6బీమన సాక్షి,



ధర్మారం మండల కేంద్రంలోని శ్రీ శివ భక్త మార్కండేయ టెంపుల్ లో కొలువైన గణేష్ నవరాత్రి ఉత్సవాల ఘనంగా జరిగాయి భక్త మార్కండేయ భక్తులు మహిళలు, చిన్నారి భక్తులు పూజలతో సాగనంపారు, ఈ ఈ గణేష్ నిమజ్జన సమితి అధ్యక్షులు ఆలయ చైర్మన్ వొడ్నాల శంకరయ్య, ఆధ్వర్యంలో కార్యక్రమం జరగక దాసి రవీందర్, భజన భక్తమండలి సభ్యులు, వోడ్నాల రవి, దేవి రాజలింగు, గుండేటి రాజేశం, బుధారపు భార్గవ్, కైలాసం, అంజిబాబు, పద్మశాలి నేత సభ్యులు కుల బాంధవులు మహిళలు కోలాటాలతో గణేశునికి వీడ్కోలు పలకడం జరిగింది,


## అధికారులు నిబద్ధతతో విధులు నిర్వహించాలి



నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 06 మనసాక్షి :-

నర్వ మండల అభివృద్ధి కోసం అధికారులు కేవలం ఆలోచనలకే పరిమితం కాకుండా, డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డి పి ఆర్) రూపంలో ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శనివారం కలెక్టర్ చాంబర్లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆస్పిరేషన్ నర్వ బ్లాక్ కింద చేపట్టాల్సిన ఉత్తమ పద్ధతులు, వినూత్న ప్రాజెక్టులు, కొత్త ఆలోచనలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో నర్వ మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. కీలక పనితీరు సూచికలు సాధించడానికి ప్రతి శాఖ తమవంతుగా చురుకైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతుల ఆదాయం పెంచే ప్రాజెక్టులు, స్వయం సహాయక సంఘాల మహిళలకు జీవనోపాధి కల్పించే కార్యక్రమాలు, నీటి సంరక్షణ చర్యలు, పాడి ప్రాజెక్టులు వంటి అంశాలపై అధికారులు విస్తృతమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని ఆమె ఆదేశించారు. విద్య, వైద్య, పశు సంవర్ధక వ్యవసాయ శాఖల అధికారులు తమ శాఖల్లో అత్యవసరమైన, ప్రజలకు ఉపయోగపడే సృజనాత్మక ప్రాజెక్టులను రూపకల్పన చేసి, డిటైల్డ్ రిపోర్ట్ రూపంలో ఇవ్వాలని కలెక్టర్ ప్రత్యేకంగా ఆదేశించారు. అధికారులు నిబద్ధతతో విధులు నిర్వహిస్తేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూరే ప్రాజెక్టులను ప్రాధాన్యతగా తీసుకోవాలి అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిఆర్డిఓ మొగలప్ప, డిఎస్వైహెచ్ఓ, డిఏఓ, డిఈఓ పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి, బంధువుల ధర్నా







శంకర్‌పల్లి: సెప్టెంబర్ 06: (మన సాక్షి):

కరెంటు షాక్ తో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శంకర్‌పల్లి మండల పరిధి లోని మహారాజ్ పేట్ గ్రామానికి చెందిన బద్రి శ్రీనివాస్ (38) కేఫ్ 3 హెూటల్ లో కొంత కాలంగా పనిచేస్తున్నాడు. శనివారం సాయంత్రం హెూటల్ లో పనిచేస్తూ హఠాత్తుగా మరణించాడు. గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామస్థులు హెూటల్ ముందు ధర్నా చేశారు. సంఘటనా స్థలానికి మోకిల పోలీసులు చేరుకున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## వినాయకుని లడ్డూ లక్ష
### వేలం పాటలో కైవసం చేసుకున్న బుర్రి రాము



తుర్కపల్లి, సెప్టెంబర్ 6 మన సాక్షి:

తుర్కపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ కాలనీలో శ్రీ విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని లడ్డూని లక్ష ఒక్క రూపాయికి బుర్రి రాము మాధురి దంపతులు వేలంపాటలో కైవసం చేసుకున్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని లడ్డు వేలం పాటలో దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితుడు రమాకాంత్ శర్మ ,బోయిని రాజు, గంగారబోయిన శివ, కళాసికం నితీష్ కుమార్ ,ఎలగల నవీన్, సుంకరి శశి ,భాను, తరుణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ ముసాయిదా విడుదల


నేలకొండపల్లి, సెప్టెంబర్ 6 మన సాక్షి:



మండలం లోని మండల ప్రాదేశిక నియోజకవర్గాల ముసాయిదా జాబితా ను శనివారం అధికారులు విడుదల చేశారు. మండలం లోని 18 ఎంపీటీసీ లకు సంబంధించిన ముసాయిదాను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా, మరియు పోలింగ్ కేంద్రాలను విడుదల చేశారు. 18 ఎంపీటీసీ లకు సంబంధించిన ఓటర్ల జాబితా పోలింగ్ కేంద్రాల ముసాయిదా ను 32 గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రకటించారు. వీటి పై అభ్యంతరాలు ఉంటే ఈనెల 8 వరకు స్వీకరిస్తారు. 9 వ తేదిన అభ్యంతరాల ను పరిశీలిస్తారు. 10 వ తేదిన పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల తుది జాబితా ను విడుదల చేయనున్నారు. ఎంపీటీసీ ముసాయిదా జాబితాల ను ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ లు పర్యవేక్షించారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడు కృష్ణయ్య

గుర్రంపోడు ,సెప్టెంబర్ 6, మన సాక్షి:



గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామానికి చెందిన బొమ్ము కృష్ణయ్య కు ఉత్తమ ఉపాధ్యాయుడి గాఎంపిక అయ్యారు .ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈ అవార్డుకు ఆయనను ఎంపిక చేశారు . ప్రస్తుతం ఆయన జిల్లా నల్గొండ అప్పాజీపేట గ్రామ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. కృష్ణయ్య కి అవార్డు రావడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు సహచర ఉపాధ్యాయులు ఆయన స్వగ్రామ కొప్పోలు ప్రజలు మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.అవార్డు ప్రకటించినందుకు ఎంఈఓ అరుంధతికి ,కృష్ణయ్య ధన్యవాదాలు తెలియజేశారు.

# కార్పోరేట్‌కు ధీటుగా పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి దామోదర్ ఆదేశాలు



**అందోలు, ఆగస్టు 06, మనసాక్షి:**

జిల్లాలో ఉన్న కేజీబీవీ , మోడల్ స్కూల్స్ , రెసిడెన్సియల్ పాఠశాలలలోని విద్యార్థులకు కార్పొరేట్ స్కూల్స్ కు ధీటుగా ప్రభుత్వ రంగం లోని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కషి చేస్తున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు.

శనివారం సంగారెడ్డి లోని జడ్పీ కార్యాలయంలో జిల్లాలో ఉన్న కేజీబీవీ , మోడల్ స్కూల్స్ , రెసిడెన్షియల్ పాఠశాలల లో సిఎస్ఆర్ నిధులతో చేపట్టనున్న మౌలిక సదుపాయాల కల్పన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లాలో ఉన్న కేజీబీవీ , మోడల్ స్కూల్స్ , రెసిడెన్సియల్ పాఠశాలలలోని విద్యార్థుల హాస్టల్ నిర్వహణ కు అవసరమైన సదుపాయాల కల్పన , బెడ్స్ , కిచెన్ సామాగ్రి , టేబుల్స్ , ప్లేట్స్ , బుక్స్ , డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు , స్పోర్ట్స్ కిట్స్ వంటి మౌలిక సదుపాయాల కల్పన పై సిఎస్ఆర్ నిధులతో జిల్లాలో చేపట్టే పనులపై నివేదిక ను సమర్పించాలని అధికారులకు మంత్రి దామోదర్ రాజనర్సింహా దిశానిర్ధేశం చేశారు. జిల్లాలో ఉన్న కేజీబీవీ , మోడల్ స్కూల్స్ , రెసిడెన్సియల్ పాఠశాలలలోని విద్యార్థులకు కార్పొరేట్ స్కూల్స్ కు ధీటుగా ప్రభుత్వ రంగం లోని స్కూల్స్ లలో మౌలిక సదుపాయాల కల్పనకు కషి చేస్తున్నామన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం విద్యా , వైద్య రంగాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్‌తో పాటు జిల్లా స్థాయి ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## భూ వివాదంలో మహిళపై దాడి

**రామసముద్రం, సెప్టెంబర్ 6, మనసాక్షి :**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం రాగిమాకుల పల్లె క్రాస్ వద్ద ఉన్న ము న్వర్ అలీషా ఖాద్రీ దర్గా భూ వివాదంలో దర్గా సభ్యురాలు ముభీనాభీ పై దాడి జరిగింది. ఈ దాడిలో ముభీనాభి తలకు తీవ్ర గాయమైంది. దర్గా కమిటీ సభ్యుల వివరాల మేరకు దర్గా కమిటీ చైర్మన్ మున్వర్ అలిషా ఖాద్రీ మృతి తర్వాత దర్గా కమిటీ చైర్మన్ పదవి కోసం గత కొన్ని నెలలుగా వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో రాబోయే రెండు నెలల్లో ఈ దర్గా లో ఉరుషు జరుగనుంది. దీని నిర్వహణ కోసం ఇరు వర్గాల మధ్య శనివారం మరోమారు వివాదం చోటుచేసుకోగా ఓ వర్గంవారు ముభీనాభీ పై దాడి చేసి గాయపరిచారు. తనపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితురాలు పోలీసులకు పిర్యాదు చేసింది.

## భక్తి మార్గంతోనే శాంతి సౌభ్రాతృత్వం

**సూర్యాపేట సెప్టెంబర్ 6 మనసాక్షి**



భక్తి మార్గం తోనే సమాజంలో శాంతి సౌభ్రాతృత్వం నెలకొంటుందని పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండురి కృపాకర్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో 45 వ గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయక చవితి వంటి పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. ఆది దేవుడిగా భావించే వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు కులమతాలకు అతీతంగా జరుపుకోవడం అభినందనీయమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడం హర్షనీయమనీ అన్నారు. ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యం ఆయుష్షులతో ఉండాలని కోరారు. అనంతరం లడ్డు వేలంపాట, లక్కీ డ్రా కార్యక్రమం జరిగింది. 21 కేజీల లడ్డూ వేలం పాట జల్లిపల్లి కృష్ణ, నాగమణి, 20016లకు కైవసం చేసుకున్నారు. 11 కేజీల లక్కీ డ్రా లో శీలం నరసింహ, శ్రీలత గెలుపొందారు. మూడు కేజీల లడ్డును 12116లకు రాజపేట అవనిజ, భావన, శివ సాయి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో గజానన్ కమిటీ సభ్యులు రత్నావతు ప్రశాంత్, మునగాల సంతోష్, మాధురి, గూడూరు రాజు, వెంకటేశ్వర్లు, శివ, రాకేష్, సంతోష్, వినయ్, మునగాల సంతోష్, మాధురి, శివ, ప్రశాంతి, రిషి, హర్షిత్, వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన



**వెల్దండ, సెప్టెంబర్ 6, మన సాక్షి:**

మండల పరిధిలోని గుండాల గ్రామంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో వెల్దండ ఎస్సై కురుమూర్తి మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంకు లావాదేవీల వివరాలు ఇతరులతో పంచుకోరాదని సోషల్ మీడియా అపరిచిత వ్యక్తులతో స్నేహం చేయరాదని చక్కగా చదువుకొని సమాజం పట్ల బాధ్యతగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ కోడం. భాస్కర్, వైస్ ప్రిన్సిపాల్ రీనా పాంచాల్, ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు అనిల్, రాహుల్, పర్వీన్, సుధీర్, అవనీష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ వైస్ ఎంపిపి రామకృష్ణారెడ్డి మృతి

**రామసముద్రం సెప్టెంబరు 6 మనసాక్షి**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల టిడిపి మాజీ వైస్ ఎంపిపి గుండ్లపల్లె రామకృష్ణా రెడ్డి 81 శనివారం మృతి చెందారు. ఈయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తుది శ్వాశ విడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. రామకృష్ణారెడ్డి టిడిపి ఆవిర్భావం నుంచి టిడిపి నేత గా ఉంటూ మూగవాడి పంచాయతీకి మూడుసార్లు సర్పంచిగా ,2000-2005 లో టిడిపి మండల వైస్ ఎంపిపి గా పనిచేసారు. పలమనేరు నియోజక వర్గ టిడిపి ఎమ్మెల్యే ఎన్. అమరనాథ్ రెడ్డి,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు , మదనపల్లె టౌన్ బ్యాంక్ అధ్యక్షుడు విద్యాసాగర్ , ఎన్ . శ్రీనాథ్, ఆర్ జె వెంకటేష్ రెడ్డి,రామసముద్రం మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్,బి ఎం కిషోర్ గౌడ్,మాజీ అధ్యక్షుడు కొండూరు నారాయణరెడ్డి ,పెద్దిరెడ్డి ప్రశాంత్ రెడ్డి,స్థానికం చిన్నూ స్వామి, కాంట్రాక్టర్ రెడ్డె ప్పరెడ్డి,శివశంకర, చలపతి నాయుడు రాటకొండ మధుబాబు,సాగర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మునివేంకటస్వామి, సర్పంచ్ ఇంజం వెంకట రమణ, టీడీపీ సీనియర్ నాయకులు చలపతి నాయుడు, మాజీ సర్పంచ్ తిప్పన్న, డాక్టర్ శివ, విశ్వనాధ నాయుడు, పెంచుపాడుస్వామి, శివ, హేమంత్ రెడ్డి , శ్రీనాథ్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు రామకృష్ణారెడ్డి పార్టీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు పాల్గొన్నారు.

## యూరియా కోసం బారులు.. రైతన్నకు తప్పని తిప్పలు



**శాలిగౌరారం సెప్టెంబర్ 6 మనసాక్షి**

యూరియా కోసం నిత్యం రైతుల భాదలు తప్పడం లేదు. మూడు రోజుల నుంచి యూరియా కోసం రైతులు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. శనివారం తెల్లవారుజామున శాలిగౌరారం ఆగ్రో సెంటర్ కు 444 బస్తాలు,పెర్కకొండారం లోని ఆగ్రో సెంటర్ కు 444 బస్తాల యూరియా లోడ్ వచ్చింది. శనివారం తెల్లవారుజాము నుంచే ఆగ్రో సెంటర్ల వద్ద రైతులతోపాటు మహిళలు కూడా పెద్ద ఎత్తున బారులు తీశారు. శాలిగౌరారం మండల వ్యవసాయాదికారిణి సౌమ్య శృతి తన సిబ్బంది తో టోకెన్ ద్వారా రైతుకు రెండు బస్తాల చొప్పున పంపిణి చేశారు.


## గణపతి లడ్డు కైవసం చేసుకున్న ముస్లిం మహిళ

**మాడుగులపల్లి, సెప్టెంబర్ 6, మన సాక్షి**



వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మాడుగులపల్లి మండలంలోని ఆగమోత్కూర్ గ్రామంలో మహాసేన యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శనివారం గణేష్ నిమజ్జన కార్యక్రమంలో భాగంగా లడ్డు వేలం పాట కార్యక్రమంలో స్థానిక ముస్లిం మహిళ ఆగా షకీరా బాను కుల మతాలకు అతీతంగా మత సామరస్యం వెల్లివిరిసే విధంగా లడ్డు వేలం పాటలో పాల్గొని 25,116 రూపాయలు లడ్డును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అండెం యాదయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రమదగణాలుకు అధిపతి అయిన వినాయకుని పూజించుకోవడం వల్ల మనం చేసే అన్ని పనులలో విఘ్నాలన్ని తొలగిపోయి ఆ వినాయకుడి ఆశీస్సులతో, గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో తులతూగాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆదర్శప్రాయంగా గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వినాయక చవితి పండుగను ఎలాంటి వివాదాలు లేకుండా మతసామరస్యంతో మనమందరము జరుపుకోవాలని కోరారు. కుల మతాలకు అతితగా ముందుకు వచ్చి వినాయకుని దగ్గర లడ్డు కైవసం చేసుకున్న ఆగా షకీరా భానుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పల్ల హనుమంతు గౌడు,భూపతి శ్రీకాంత్ గౌడ్,భూపతి శ్రీను గౌడ్,బోల్లెపల్లి రాజు గౌడ్, అండెం సదానందం గౌడ్, తదితరుల ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు శోభయాత్రలో పాల్గొన్నారు.

## పనులను నాణ్యతతో చేపట్టాలి



**కామారెడ్డి జిల్లా బిబిపేట్ సెప్టెంబర్ 06, మన సాక్షి:**

మండల కేంద్రంలో, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను ఎంపీడీవో పూర్ణ చంద్రోదయ కుమార్ శనివారం పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం నిరుపేదల కోసం, ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేసిందని. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**కోటగిరి, సెప్టెంబర్ 06,మన సాక్షి**



అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేసిన పాత పోతంగల్ నవయుగా యూత్ సభ్యులు. పోతంగల్ మండల కేంద్రంలో పాత పోతంగల్ లో కొంతలి నాగయ్య ముదిరాజ్ కొద్ది రోజుల నుండి ఆరోగ్యం బాగాలేక శు క్రవారం మరణించరు. ఈ విషయం తెలుసుకొని కొంతలి నాగయ్య కుటుంబానికి యూత్ సభ్యులు తమ వంతు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నవయుగ యూత్ సభ్యులు, బూరుబోయిన రమేష్, పవన్, గంగాధర్, ధర్మేందర్, కన్నం రాము, తదితరులు ఉన్నారు.

## గంగమ్మ ఒడిలోకి చేరిన గణనాథులు

**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 06 మనసాక్షి :-**





నారాయణపేట జిల్లా కేంద్రం ఆధ్యాత్మిక నగరం. ధార్మికత, భక్తి భావం ఎక్కువ కలిగిన ఈ పట్టణంలో హిందువుల పండుగలకు ప్రత్యేకత ఉంది. ముంబై, పూణే, హైదరాబాద్ తర్వాత నారాయణపేట లోనే గణేష్ నిమజ్జనం ఉత్సవ లు వేడుకలు అత్యంత వైభవంగా నేత్రపర్వంగా జరుగుతాయి. అంతటి విశిష్టత కలిగిన గణేష్ నిమజ్జనం ఉత్సవ వేడుకలు శనివారం జిల్లా కేంద్రంలో చెక్క భజనలు, కోలాటం, నృత్యాలతో ఎంతో ఉత్సాహంగా ఉల్లాసభరితంగా జరిగాయి. గణేష్ మార్గ్, సరాఫ్ బజార్, సెంటర్ చౌక్ నుండి కొండారెడ్డిపల్లి చెరువు వరకు శోభయాత్ర జరిగింది. నారాయణపేట గణేష్ నిమజ్జన ఉత్సవాలకు రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. పురాతన, చారిత్రాత్మకమైన అలంకరణలు చేయడం నారాయణపేట యొక్క ప్రత్యేకత. గణేష్ నిమజ్జనం సందర్భంగా కొండారెడ్డిపల్లి చెరువు దగ్గర పోలీస్ రెవిన్యూ ఫైర్ ఎలక్ట్రికల్ ఏఈ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**ఆకట్టుకున్న అలంకరణలు ::**

గణేష్ నిమజ్జనం ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని పలు మండపాల వారి అలంకరణలో అబ్బురపరిచాయి. మహంకాళి మందిరం వారు సత్య యుగంలో సింధూర సురుడు అనే రాక్షసుని సంహరిస్తున్న వినాయకుడు తదనంతరం అమ్మవారికి రాక్షసుని తలను సమర్పిస్తున్న అలంకరణ అబ్బురపరిచింది. అలాగే గౌడుగు గేరి యువజన సంఘం వారు శ్రీ మహావిష్ణువు మత్స్యవతారం దాల్చి పాతాళంలో దాగి ఉన్న హయాగ్రీవుడు అనే రాక్షసుడు ను సంహరించి వేదాలను రక్షించి రాబోయే నైమీతిక ప్రళయ విపత్తు నుండి జీవరాశులను కాపాడిన అలంకరణ చేశారు. సుభాష్ రోడ్ హనుమాన్ యువజన సంఘం వారు కుంభకర్ణుని సంహారం అలంకరణ, ఎస్ ఎస్ కె సమాజ్ మడివారు జిల్లా ఆసుపత్రి తరలింపుతో రోగులు పడుతున్న ఇబ్బందులు తెలిపే అలంకరణ, కలల్వాడి ముదిరాజ్ యువజన సంఘం వారు భక్తప్రహ్లాదుడి తండ్రి అయిన హిరణ్య కర్షకుని నరసింహ స్వామి సంహరించుట అలంకరణ అబ్బురపరిచింది. విశ్వహిందూ పరిషత్ వారు వివిధ వినాయకమండపాల వారికి స్వాగతం పలుకుతూ నిర్వాహకులకు మెమెంటో అందజేసి వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు.

గణేష్ నిమజ్జనం ఉత్సవాల వేడుకల సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆధ్వర్యంలోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఓటరు జాబితాలో అభ్యంతరాలు తెలుపవచ్చు

**వేములపల్లి సెప్టెంబర్ 06 మన సాక్షి**



రానున్న ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికల ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపవచ్చు అని వేములపల్లి ఎంపీడీవో జితేందర్ రెడ్డి తెలిపారు. శనివారం వేములపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం ఎంపీటీసీ/ జడ్పిటిసి యొక్క పోలింగ్ కేంద్రాల వారిగా డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా, మండల పరిషత్ కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్టుగా ఆయన తెలిపారు. ఇట్టి ఓటర్ జాబితాలో ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే 6 వ తారీకు నుండి8 వ తారీకు వరకు తమ దృష్టికి తెచ్చి పూర్తి సమాచారం తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. అంతేకాకుండా వేములపల్లి మండలంలోని మొత్తం పోలింగ్ స్టేషన్లో 38 ఉండగా అందులో 9966 మంది పురుషులు ఓటర్లు ఉండగా, మహిళా ఓటర్లు 10602 ఉన్నట్టు ఆయన తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్క ఓటరు తమకి ఏమైనా అభ్యంతరాలు ఉంటే చూసుకోవచ్చని ఆయన తెలిపారు.

## రుద్ర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిమజ్జనం

**చింతపల్లి. సెప్టెంబర్ 6 మన సాక్షి..**



చింతపల్లి మండల పరిధిలోని ( మాల్ ) వెంకటేశ్వర నగర్ గొడకొండ్ల, గ్రామ పరిధిలో మాజీ జెడ్పిటిసి మాస మంజుల భాస్కర్ సమక్షంలో రుద్ర యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా యువకులు భక్తిశ్రద్ధలతో మండపం వద్ద తొమ్మిది రోజులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాసభాస్కర్ మాట్లాడుతూ దైవచింతన తో మానసిక ప్రశాంతత నెలకొంటుందని వారన్నారు. ప్రతి శుభకార్యానికి ఆదిమూలమైన గణపతికి దేశవ్యాప్తంగా పూజలు చేయడం మన హిందూ ధర్మ సాంస్కృతి సాంప్రదాయ నికి ప్రత్యేకత అని వారు పేర్కొన్నారు. గణేష్ మండపాల వద్ద స్వామివారికి ప్రతినిత్యం పూజా కార్యక్రమాలతో పాటు నైవేద్యా అన్న ప్రసాదాలు అందించడం ఎంతో భక్తి భావంతో కూడిందన్నారు. శుక్రవారం రాత్రి నిమజ్జనం సందర్భంగా భక్తి పాటలు, కోలాటంతో, విద్యుత్ కాంతుల నడుమ గణపయ్యను పలు వీధుల గుండా ఎంతో ఉత్సాహంగా ఊరేగిస్తూ గణపయ్యను ఉత్సవ కమిటీ యువకులు నృత్యాలు చేస్తూ ప్రశాంత వాతావరణంలో నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి మాస మంజుల భాస్కర్, హరి ప్రసాద్,పండు, కుంటల క్రాంతి, ఊరే మహేష్, పుప్పాల మని చంద్ర, మాస సాయి అభినవ్, ఆదిత్య, పిట్టల శివ, కే చరణ్, హర్షవర్ధన్,నిరంజన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రోగులకు బ్రేడ్ పంపిణి

**శాలిగౌరారం సెప్టెంబర్ 6 మనసాక్షి**




లయన్స్ క్లబ్ మల్టిపుల్ కౌన్సిల్ ఫాస్ట్ ఛైర్మెన్,జి ఎస్ టీ కోఆర్డినేటర్,పి ఎం జి ఎఫ్ లయన్ తీగల మోహన్ రావు జన్మదిన వేడుకలు శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, స్నాక్స్ అందజేశారు. ఈ సందర్భంగా జోన్ ఛైర్మెన్ బుడిగె శ్రీనివాసులు మాట్లాడుతూ లయన్ తీగల మోహన్ రావు జిల్లాలో, మల్టీపుల్ లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి లయనిజం లో ఎంతో గుర్తింపు పొందారన్నారు. ఈ కార్యక్రమం లో డీ సీ మెంబర్ డెంకల సత్యనారాయణ, క్లబ్ ఉపాధ్యక్షులు దునక వెంకన్న, క్లబ్ మెంబర్ గుండ్ల రామ్మూర్తి,ఆసుపత్రి పి హెచ్ ఎన్ రాములమ్మ, సూపర్ వైజర్ మరియా తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తుని నిర్ణయించేది ఉపాధ్యాయులే

**కల్వకుర్తి, సెప్టెంబర్ 06,మన సాక్షి, న్యూస్**




కల్వకుర్తి పట్టణంలోని వైఆర్ యం జూనియర్ %డ% డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ సదానందం గౌడు గారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల కరస్పాండెంట్ రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ భారతీయ సమాజంలో ఉపాద్యాయ వృత్తికి గొప్ప గౌరవం కలదు. గురు శిష్యుల బంధం మహోన్నతమైనది. సర్వేపల్లి రాధాకృష్ణన్ టీచర్ నుంచి వైస్ చాన్సులర్ గా ,దేశభక్తినిగా, రష్యా దేశానికి రాయబారిగా సమర్ధవం తంగా విధులు నిర్వహించారన్నారు . ప్రిన్సిపాల్ సదానందం గౌడు మాట్లాడుతూ ఏ స్వార్థం లేకుండా ,ఏమీ ఆశించకుండా , తనను మించిన వారు తన శిష్యులు కావాలని మనసారా దీవించే విశాల హృదయం గరువుదని తాను కరిగిపోతూ కొట్లాదిమంది హృదయాల్లో జ్ఞానజ్యోతులు వెలిగించే త్యాగమూర్తులే అధ్యాపకులని, విద్యార్థులు దేశ భవిష్యత్తుకు,నవ సమాజ నిర్మాణ కర్తలని విద్యా , విజ్ఞానం ,చదువు, సంస్కారం, క్రమశిక్షణ,దేశభక్తిని విద్యార్థుల్లో కల్గించి వాళ్ళ సర్వతో ముఖాభిద్దికి జీవితాన్ని అంకితం చేసేవారే గురువులని సదానందం గౌడు పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కళాశాల అధ్యాపకులను శాలువా, మెమొంటోలతో ఘనంగా విద్యార్థులు సన్మానించారు. కళాశాల అధ్యాపకులు నవీన్ కుమార్ ,యాదయ్య,ప్రభాకర్ గౌడ్, మొగులయ్య, శ్రీశైలం గౌడు, రామకృష్ణ , శ్రీనివాస్, బాలరాజ్ , ఉమేష్ ,,హుస్సేన్ భాగ్యలక్ష్మి, షబానా బేగం, శరత్ కుమార్ పాల్గొన్నారు.

## రాళ్లబంధం వాగును పట్టించుకోండి


**నేలకొండపల్లి, సెప్టెంబర్ 6 మన సాక్షి :**



మండలం లోని చెరువుమాధారం-మంగాపురంతండా గ్రామాల మధ్య ఉన్న రాళ్ల బంధం వాగు ను పట్టించుకోవాలని సీపీఐ పాలేరు డివిజన్ నాయకులు పాల్తీయ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం రాళ్లబంధం వాగు ను పార్టీ ప్రతినిధులు సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు...వర్షాకాలం వస్తే రాళ్లబంధం వాగు పొంగి చప్టా తెగిపోతుందని అన్నారు. దీని వలన చెరువుమాధారం, మంగాపురం, వల్లభి, రాయగూడెం తదితర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయని అన్నారు. నిత్యం రాకపోకలు సాగించే రైతులు తీవ్ర %-% అవస్థలు పడుతున్నారని అన్నారు. 2023 లో అప్పటి ప్రభుత్వం 25 లక్షలతో పనులు చేపట్టేందుకు శంఖుస్థాపన చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. వాగు ఇబ్బందులు లేకుండా శాశ్వత పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు భూక్యా రాములు, గుగులోత్ వెంకటేశ్వర్లు, పగిడిపత్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గణేష్ నిమర్జన శోభాయాత్ర

**మిర్యాలగూడ/వేములపల్లి,మన సాక్షి:**



గణేష్ నిమజ్జన శోభాయాత్ర శాంతియుతంగా కొనసాగు తుంది. శనివారం మండలంలోని రావు లపెంట గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. భక్తులు గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో లడ్డు వేలం పాట నిర్వహించగా..ధరణికోట నాగరాజు- విజయలక్ష్మి దంపతులు రూ:15,116 రూపాయలతో కైవసం చేసుకున్నారు.అనంతరం రాత్రి ప్రధాన వీధుల నడుమ గణేష్ నిమజ్జన శోభాయాత్ర కమనీయంగా సాగింది. డప్పు వాయిద్యాలు, భజన కీర్తనల మధ్య ఊరేగింపుగా నిమజ్జనం ప్రాంతానికి తీసుకువచ్చారు. గణపతి బప్పా మోరియా' నినాదాలు, యువకుల నృత్యాలతో వీధులు మారుమోగాయి. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బజరంగ్ బలి హనుమాన్ మందిరం వద్ద అన్నదానం



**కోటగిరి, సెప్టెంబర్ 06, మన సాక్షి**

పోతంగల్ మండల కేంద్రం లోని బీసీ కాలనీ బజరంగ్ బలి హనుమాన్ గణేష్ మండలి ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్ఐ సునీల్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో బజరంగ్ బలి గణేష్ మండలి కమిటీ అధ్యక్షులు కేశ వీరేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పుప్పాల శంకర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపధ్యక్షులు,గంధపు పవన్,గణేష్ మండలి సెక్రెటరీ ఉమాకాంత్, ఉపాధ్యక్షులు టైలర్ సాయిలు, మాణిక్ అప్ప,గంధపు రాజు, దత్తు,వడ్ల సంజు, గంగరాజు, కేశ క్రాంతి కిరాణ గంగాధర్,దత్తు,కుర్మా సాయిలు, శంకర్, సురేష్,గంగాధర్, హన్మాండ్లు,సుభాష్, నాగు, సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా నిమజ్జన వేడుకలు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 6 మన సాక్షి:**

మండలం లోని వివిధ గ్రామాలలో శనివారం వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం అంగరంగం వైభవంగా జరిగింది. మండలం లోని ముజ్జుగూడెం, చెరువుమాధారం, రాజేశ్వరపురం, మంద్రాజుపల్లి తదితర గ్రామాలలో చెరువులలో నిమజ్జన కార్యక్రమం ను నిర్వహించారు. అదే విధంగా పైనంపల్లి, రామచంద్రాపురం చెన్నారం తదితర గ్రామాల భక్తులు పాలేరు ఏటిలో నిమజ్జనం చేశారు. నాచేపల్లి గ్రామంలో అమ్మ ఫౌండేషన్ వారి సహకారంతో గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఆటా, పాటలతో నృత్యాలు చేస్తూ..కోలాటం, డప్పు వాయిద్యాలతో సంబురంగా నిమజ్జన వేడుకలు నిర్వహించారు. నిమజ్జన వేడుకల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక . ఏర్పాట్లు చేశారు.

## ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

**సూర్యాపేట సెప్టెంబర్ 6 మనసాక్షి**



ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని జై గౌడ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పంతంగి దశరథ గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 14వ వార్డు మెయిన్ రోడ్ స్నేహ నగర్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాల 18వ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద లడ్డూ వేలం పాటను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. వేడుకలకు సహకరించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. వినాయకుని ఆశీస్సులతో అందరూ మంచిగా ఉండాలని ఆకాంక్షించారు.లడ్డూ వేలం పాటలో బీఆర్ఎస్ పార్టీ 14వ వార్డు అధ్యక్షులు అన్నపూర్ణపు నరేందర్ గౌడ్ రూ.18116కు స్వామి వారి లడ్డూను దక్కించుకున్నారు.కమిటీ ఆధ్వర్యంలో 41 కేజీల లడ్డూకు నిర్వహించిన లక్కీ డ్రా లో రాజేష్ లలిత లడ్డూను గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో సభ్యులు మనోజ్, సందీప్, బన్నీ, సంజయ్, చింటూ, నాని, సాయి, గోపి, కౌశిక్,గోపి,నసీర్, నదీమ్, అజయ్, రోహిత్, శ్రీను, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

## కుక్కల దాడిలో లేగదూడి మృతి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 6 మన సాక్షి:**



మండలం లోని చెరువుమాధారంలో కుక్కల దాడిలో లేగ దూడ మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని చెరువుమాధారం గ్రామానికి చెందిన తెల్లగొర్ల అనిల్ అనే రైతు కు చెందిన లేగ దూడ ను శనివారం కుక్కల దాడి చేసి చంపేశాయి. అప్పుడే పుట్టిన లేగ దూడ ను పశువుల కొట్టంలో ఫడుకోబెట్టాడు. ఒక్కసారిగా కుక్కల గంపు వచ్చి లేగదూడ ను ఈడ్చుకూంటు తీసుకెళ్లాయి... గుంపు అంతా కలిసి చంపేశాయి. అంతే కాకుండా మరి కొన్ని పశువులను పరుగులు తీయించాయని స్థానికులు పేర్కోన్నారు. తక్షణమే అధికారులు స్పందించి కుక్కల బెడదను నివారించాల్సిన అవసరం ఉందని పలువురు కోరారు.

## నిమజ్జనంలో అపశృతి

### డాన్స్ చేస్తూ కుప్పకూలి మృతి చెందిన మున్సిపల్ కార్మికుడు.

**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 06 మనసాక్షి :**



నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం గణేష్ నిమజ్జనంలో అపశృతి చోటు చేసుకుంది.వినాయకుని ముందు డాన్స్ చేస్తూ బురుడు వాడికి చెందిన శేఖర్ (45) కుప్పకూలి పడిపోయి మరణించాడు. మున్సిపాలిటీ లో వాటర్ సెక్షన్ లో ఔట్ సోర్సింగ్ కార్మికుడుగా పనిచేస్తున్న శేఖర్ మృతి చెంది ఉత్సవంలో విషాదం నింపాడు. ఏరియా ఆసుపత్రి ముందు గణేష్ డీజే ముందు డాన్స్ ఆడుతూ కిందపడి అపస్మారక స్థితి లో పడడం తో హుటాహుటిన విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్ రెడ్డి సహాయంతో సిపిఆర్ నిర్వహించినా ఫలితం లేకపోయింది.వెంటనే ఆటోలో వేసుకొని పాత బస్టాండ్ దగ్గర ఉన్న యశోద హాస్పిటల్ ముందు హుటాహుటిన డాక్టర్ తో చికిత్స చేసిన లాభం లేకపోయింది.శేఖర్ అప్పటికే వ్యక్తి మృతి చెందాడని డాక్టర్ తెలిపారు.శవాన్ని జిల్లా ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

బిజెపి నేతల పరమార్శ :

మున్సిపల్ కార్మికుడు శేఖర్ కుప్పకూలి మృతి చెందిన విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రతంగ్ పాండు రెడ్డి జిల్లా ఆస్పత్రికి చేరుకుని భౌతిక కాయాన్ని సందర్శించి సంతాపం తెలి పారు.శేఖర్ కుటుంబ సభ్యు లను ఓదార్చి పరామర్శిం చారు.

## విమర్శిస్తే సహించేది లేదు

**ఊర్కొండ, సెప్టెంబర్ 06,మన సాక్షి**



నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఠాగూర్ తండా లో ఎంజేఆర్ లంబాడీ యువసేన ముఖ్య కార్యకర్తల సమావేశంలో భాగంగా సెప్టెంబర్ 03వ తేదీన మాదారం గ్రామం నుండి రాచాలపల్లి మీదుగా ఉరుకొండ తహసిల్దార్ కార్యాలయం వరకు మా నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి చేపట్టినటువంటి పాదయాత్రకు ప్రజల నుండి మంచి స్పందన రావడంతో కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేక మా నాయకుడిపై విమర్శలు చేయడం సరికాదని, అభివృద్ధికి నోచుకోని ఠాగూర్ తండా నుండి ఊర్కొండ పేట మీదుగా రెడ్యా తండా వరకు రోడ్డు సమస్య.ఠాగూర్ తండా నుండి బూర్గువాని కుంట తండా వరకు రోడ్డు సమస్య జకినాలపల్లి నుండి అమ్మపల్లి తండా వరకు రోడ్డు సమస్య ఇవే కాకుండా మండలంలో మిగిలిన గ్రామాలలో ఉన్న రోడ్ల సమస్యలపై దృష్టి పెట్టాలని తెలిజేస్తున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో వచ్చి 2 సంవత్సరాలు గడిచిపోతున్నా 420 హామీలు, 6 గ్యారంటీలను తుంగలో తొక్కారని వాటిని అమలుచేయలేక నిరంతరం ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలపై పోరాడుతున్నా మా నాయకుడిపై విమర్శలు చేయడం హాస్యాస్పదమని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యం జే ఆర్ లంబాడీ యువసేన అధ్యక్షుడు కరాటే కిరణ్ నాయక్, యువసేన సభ్యులు తిరుపతి నాయక్, వినోద్ నాయక్, మురళి నాయక్,సాగర్ నాయక్, నితిన్ నాయక్, సాయి నాయక్, రంజిత్ నాయక్, చరణ్ నాయక్, ప్రవీణ్ నాయక్, నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి సన్నిధిలో గోలి ప్రత్యేక పూజలు

**ఆమనగల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 06 మనసాక్షి:**



ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని నవచైతన్య కాలనీలో బుద్ధినాథ్ వినాయక కమిటీ ఆధ్వర్యంలో శనివారము ఏర్పాటు చేసిన వినాయక మండపంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలీ శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని నిమజ్జనం సమయంలో జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ సురమల్ల సుభాష్, సైదులు గౌడ్,కమిటీ సభ్యులు చలిచీమల సతీష్,కృష్ణ,శివ, కార్తీక్,రాఘవేందర్,కృష్ణ, మహేష్,రాకేష్,భరత్,జంగయ్య, బాబు,ప్రవీణ్,గణేష్,జగన్, వినయ్,కృష్ణయ్య,చింటూ,శివ, తరుణ్,కుమార్,లు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలతో ఆధ్యాత్మిక భావన

**ఆమనగల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 06 మనసాక్షి:**



గణేష్ ఉత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందిస్తాయని స్థానిక ప్రముఖ సంఘా సేవకులు పాపి శెట్టి రాము అన్నారు. గణేష్ ఉత్సవాలలో భాగంగా ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని 15వ వార్డు ఉదయ్ నగర్ కాలనీలోని అల్టిమేట్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారము రాత్రి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము స్థానిక ఎస్సై బి వెంకటేష్ హాజరై మండపాం వద్ద ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి ఉత్సవాలు హిందూ ధర్మానికి నిలువెత్తు నిదర్శనం అని వచ్చినచోటకే మళ్లీ వెళ్తామనే నీతిని ఈ ఉత్సవాలు సూచిస్తా యని అభిప్రాయపడ్డారు.అన్ని వర్గాల ప్రజలు ఉత్సవాలలో పాల్గొనడం మన దేశ సంస్కృతికి సూచిక అని అన్ని వర్గాల ప్రజలు తమ ఇష్ట దైవాన్ని కొలిస్తే మనస్సు ప్రశాంతత ఉంటుందని కుటుంబంలో శాంతి నెల కొంటుందని చెప్పారు.ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారికి అల్టిమేట్ యూత్ సభ్యులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అల్టిమేట్ యూత్ సభ్యులు బావండ్ల వెంటకటేష్, కృష్ణ,సాయి కుమార్,శేఖర్,పి నవీన్,ఎన్ శ్రీకాంత్,శివరాజ్,ఎన్ శివ,రాజు,నాగరాజు,శివ,రోహిత్, గోపి,సురేష్,ఎస్ సాయి,తోటస్, రామ్ చరణ్,అక్షయ్,ఏశ్వంత్, నిఖిల్,మణికంఠ,కాలనీ వాసులు అంజయ్య,లక్ష్మయ్య, యాదయ్యలు,శ్రీను,సామల రవి, కర్నాటి లక్ష్మయ్య,జంగయ్య,లు పాల్గొన్నారు.

## మట్టి గణపతికి పూజలు చేసిన ముగ్గురు ఎస్ఐలు

**శంకర్‌పల్లి: సెప్టెంబర్ 06: (మన సాక్షి):**



శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్ సమీపాన గల శ్రీ విఠలేశ్వర ఆలయంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన మట్టి గణపతికి ముగ్గురు ఎస్సైలు దేవేందర్, సురేష్, బీరప్పలు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు రాజేశ్వర్ జోషి వారిని స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులకు ప్రముఖ వ్యాపారవేత్త దారం ప్రభు అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దారం వెంకటేష్, దారం శ్రీనివాస్, దారం రాఘవేందర్, ఉన్నారు.

## శివాలయంలో చిత్ర యూనిట్ బృందం ప్రత్యేక పూజలు

**శంకర్‌పల్లి: సెప్టెంబర్ 06: (మన సాక్షి):**



శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ వారిలో వెలిసిన 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో అందెల రవమిది చిత్ర యూనిట్ బృందం శనివారం స్వామి వారికి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం నాట్య మార్గం ప్రొడక్షన్ బ్యానర్ పై నిర్మాత ఇంద్రాణి దావులూరి శివ భట్టిప్రోలు సమర్పణలో తెరకెక్కుతున్న అందెల రవమిది సినిమా పోస్టర్ ను ఆలయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు స్వామి చేతుల మీదుగా విడుదల చేశారు. ఆలయ నిర్వాహకులు చిత్ర యూనిట్ బృందానికి స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, చిత్రపటాన్ని బహుకరించారు. చిత్ర బృందం మాట్లాడుతూ ఈ సినిమా ఈనెల 19న థియేటర్లలో విడుదల కానుందని, అలాగే అమెజాన్ ప్రైమ్ ఓటీటిలో దసరాకు రాబోతుందని తెలియజేశారు. అయితే పోస్టర్ మాత్రం చాలా ఆసక్తికరంగా ఉంది. చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే, రచయిత అమెరికా వాస్తవ్యులు ఐటీ రంగ నిపుణులు వేణు నక్షత్రం 30 సంవత్సరాల నుంచి అక్కడే స్థిరపడ్డారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, డబ్బింగ్ కళాకారిణి రైటర్ వ్యాఖ్యాత కృష్ణవేణి శఠగోపం, అర్చకులు ప్రమోద్, కమిటీ సభ్యుడు గోపాల్ ఉన్నారు.

# పి-4 విధానంతో విద్య,వైద్య సౌకర్యాలు మెరుగు

**రామసముద్రం, సెప్టెంబర్6, మనసాక్షి**



అన్నమయ్య జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసమే పిపిపి పద్ధతిలో మదనపల్లిలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె వెంకటేష్ స్పష్టం చేశారు.శనివారం నిమ్మనపల్లి సర్కిల్ నందు స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లి మెడికల్ కళాశాల విషయంలో ఎమ్మెల్యే రాజీనామా చేయాలని బియస్పి రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కోరడం హాస్యాస్పదమన్నారు.అలాగే ఆయన చేసిన వ్యాఖ్యలను అర్జె వెంకటేష్ ఖండించారు.గతంలో ఎన్డిఏ ప్రభుత్వం ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక్క మెడికల్ కళాశాలని ఏర్పాటు చేయాలనీ ఇందులో కేంద్రం 60 శాతం,రాష్ట్రం 40 శాతం వాటాతో పాలసీ తెస్తే,రాష్ట్ర వాటా నిధులను విడుదల చేయడంలో జగన్ ప్రభుత్వం విఫలం చెందడమే కాకుండా,కేంద్రం ఇచ్చిన నిధులతో అరాకొర భవనాలు నిర్మించి,మౌలిక సదుపాయాలు సిబ్బందిని నియామకాలు చేయలేకపోయిందన్నారు.దీంతో కాకినాడలో రెండవ ఏడాది తరగతులు అద్దె భవనాల్లో నిర్వహించే దుస్థితి వచ్చిందని గుర్తు చేశారు.గత ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలలు తెస్తే వాటిలో కేవలం ఐదు కళాశాలకు మాత్రమే అనుమతులు ఇచ్చారని గుర్తు చేశారు.ఎన్నికల ముందు వైసిపీ అధినేత జగన్ మెడికల్ కళాశాలల పేరుతో డ్రామా ఆడారన్నారు.అదే తెలంగాణ ప్రభుత్వం అప్పట్లో విజయవంతంగా మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసుకొందన్నారు.జులై 15న మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సరైన భవనాలు,వసతి సౌకర్యాలు లేవని నిరకరించిందని పేర్కొన్నారు.తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రం ఆర్థికంగా లోటు బడ్జెటులో వున్నా,పబ్లిక్,ప్రయివేటు భాగస్వామ్యంతో మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని గుర్తుచేశారు.కేంద్రంలో ఎన్డిఏలో రాష్ట్రంలో కుటమి ప్రభుత్వంలో పిపిపి పద్దతిలో మెడికల్ కళాశాలల ఏర్పాటు చేయడం వలన ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.ఇప్పటికే మదనపల్లెలో వంద పడకల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వున్నా మెరుగైన వైద్యం కావాలంటే తిరుపతి,బెంగుళూరు,చెన్నై వంటి దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తోందని,ఈ పరిస్థితిలో మెడికల్ కళాశాల సేవలు అందుబాటులోకి వస్తే ఇక్కడే వైద్యం పొందే అవకాశం కలుగుతుందని వివరించారు.కూటమి ప్రభుత్వం వైద్యరంగానికి పెద్దపీట వేసిందని,ప్రజలు మెడికల్ కళాశాలల విషయంలో అపోహలు విడాలని కోరారు.ప్రతిపక్షాలు పోరాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేదని హితవు పలికారు.కాగా మదనపల్లి వైసీపీ ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ 60 శాతం వికలత్వం ఉన్నవారికి పెన్షన్లు తొలగిస్తున్నారని చేసిన ఆరోపణలు అర్ధరహితమన్నారు.ఎక్కడైన పెన్షన్లు కోతపెట్టి ఉంటే నిరూపించాలని కోరారు.యూరియా రష్యా,ఉక్రెయిన్ యుద్ధం కారణంగా సరఫరా తగ్గిందని,ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని అందించే విధంగా కృషి చేసిందన్నారు.సంక్షేమ పథకాలు అమల్లో చంద్రబాబుతో ఎవరు పోటీ పడలేరన్నారు.టిడిపి రాజంపేట పార్లమెంట్ మహిళా కార్యదర్శి విజయమ్మ,నాగమణి,ప్రమీలలు మాట్లాడుతూ నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసం,నియోజకవర్గం అభివృద్ధి కోసం పనిచేస్తున్న ఎమ్మెల్యేని రాజీనామా చేయాలని కోరడంలో అర్థం లేదన్నారు.ప్రజలు ఓట్లు వేస్తే షాజహాన్ బాషా ఎమ్మెల్యే అయ్యారని,ఇప్పటికైనా బురద చల్లడం మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంట్ మహిళా కార్యదర్శి విజయమ్మ,రాచవేటివారిపల్లె గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున,ఉషారాణి,నాగమణి,ప్రమీలమ్మ, రాటకొండ భారతి,భువనేశ్వర్ రెడ్డి,గండికోట గణేష్ బాబు,విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# తడ్కల్ లో లక్కీడ్రాలో ఎల్ఈడి టీవీ, లడ్డూ

**కంగ్టి, సెప్టెంబర్ 06, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల తడ్కల్ గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి గణేష్ ఉత్సవ కమిటీ లక్కీ డ్రా నిర్వహించింది. ఇందులో గ్రామానికి చెందిన కుమ్మరి పండరి ఎల్ఈడి టీవీ, లడ్డూ గెలుచుకున్నారు. నిరుపేద కుటుంబమైన వీరు రూ.100 చెల్లించి డ్రాలో పాల్గొన్నారు. అనూహ్యంగా అదృష్టం తలుపు తట్టడంతో వారి ఆనందానికి అవధులు లేవని తెలిపారు. ఈ గెలుపు వారి జీవితంలో అదృష్టాన్ని తెచ్చిందని పేర్కొన్నారు.

" రాసోల్ గణేష్ లడ్డు రూ. 40 వేలు "

కంగ్టి మండల రాసోల్ గ్రామంలో శివాజీ మహారాజ్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ యొక్క లడ్డు వేలంపాట కార్యక్రమం నిర్వహించారు. ఇందులో గ్రామానికి చెందిన బక్కజే నవీన్ పాటిల్ రూ 40 వేలకు వేలం పాట పాడి లడ్డు మహాప్రసాదాన్ని సొంతం చేసుకున్నారు.ఈ సందర్భంగా గణేష్ కమిటీ నిర్వాహకుడు లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం గణేశుడికి నిమజ్జనం కోసం శోభయాత్ర గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులూ పాల్గొన్నారు.

# ఇండ్ల నిర్మాణం పనుల్లో వేగవంతం చేయాలి

## నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**కనగల్ సెప్టెంబర్ 06, మన సాక్షి:**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను వేగవంతం చేయాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. శనివారం కనగల్ మండలం తేలకంటిగూడెంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను ఆమె పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కింద గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను చేపడుతున్నట్లు వివరించారు. ఇప్పటికే మెజారిటీ ఇండ్ల నిర్మాణం పనులు పూర్తయ్యాయని, అసంపూర్తిగా ఉన్న ఇండ్లను సైతం పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. నిర్మాణాలు పూర్తయిన వెంటనే రోడ్లు %-% భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో గృహాల ప్రారంభోత్సవం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి, హౌసింగ్ పీడీ రాజ్ కుమార్, తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో సుమలత, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బోగరి రాంబాబు, పంచాయతీ కార్యదర్శి క్రాంతి, నాయకులు బిళ్ళపాటి మోహన్ రెడ్డి, రామ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడి ఆశీస్సులు ప్రతి కుటుంబానికి దక్కాలి

**చింతపల్లి. సెప్టెంబర్ 6 మనసాక్షి..**



వినాయకుని ఆశీస్సులు ప్రతి కుటుంబానికి దక్కాలని చింతపల్లి ఎస్ ఐ ముత్యాల రామ్మూర్తి పేర్కొన్నారు. శనివారం చింతపల్లి మండల పరిధిలోని గడియ గౌరారం గ్రామంలో చివరి రోజు నిమ్మజనం సందర్భంగా వినాయక మండపం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ నిర్వాహకులు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చింతపల్లి ఎస్సై రామ్మూర్తి హాజరై మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతనతో గణపతి నవరాత్రి ఉత్సవాల పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాలలో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. మండపాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉత్సవ కమిటీ నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. గత తొమ్మిది రోజుల నుండి మండలంలో అన్ని గ్రామాలలో తగిన బందోబస్తు ఏర్పాటు చేసి ఈ ఉత్సవాల నిర్వహణకు పోలీసులు ఎంతో శ్రమ పడ్డారన్నారు. చింతపల్లి పీఎస్ పరిధిలో పనిచేసే ప్రతి ఒక్క కానిస్టేబుల్, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడిగౌరారం మాజీ సర్పంచ్ ఉజ్జి ని విద్యాసాగర్ రావు, ఉజ్జి ని అంజల్ రావు ,వెంకట్ రాములు ,మాజీ ఎంపిటిసి జక్కుల వెంకటయ్య, తంగేళ్ల శ్రీనివాస్, ఆదిరాల కృష్ణయ్య, ఎస్ కే జానీ, గ్రామ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైభవంగా గ్రామాల్లో గణేష్ శోభాయాత్ర

**కనగల్ సెప్టెంబర్ 06, మన సాక్షి:**



మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో శనివారం వైభవంగా ఏకదంతుడి నిమజ్జనం శోభాయాత్రలు జరిగాయి. నవరాత్రులు భక్తిశ్రద్ధలతో గణనాధులకు భక్తులు పూజలు నిర్వహించారు. వినాయకుడి విగ్రహాల వద్ద లడ్డు వేలం పాట, కలశం, పట్టు వస్త్రాలు మనిమాల తదితర వాటికి అత్యధికంగా వేలం పాడి భక్తులు దక్కించుకున్నారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై లంబోదరుడి విగ్రహాలను ఊరేగింపుగా తరలించారు. మహిళల కోలాట ప్రదర్శనలు, యువకులు తీన్మార్ దరువులకు నృత్యాలు చేశారు. పండగ వాతావరణంలో వినాయకుడి విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. కొన్ని బొజ్జ గణపయ్య విగ్రహాలను గ్రామ చెరువుల్లో నిమజ్జనం చేయగా, మరికొన్ని విగ్రహాలను శ్రీశైలం, సాగర్, భద్రాచలం, తదితర పుణ్యక్షేత్ర నదులకు తరలించారు. ఆయా కార్యక్రమాలలో ఏకదంతా యూత్ సభ్యులు, పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నిమజ్జనం

**రామసముద్రం, సెప్టెంబర్ 6 మనసాక్షి**



అన్నమయ్య జిల్లా మండల కేంద్రం బోయవీధి, బిసి కాలనీ బలిజ వీధి, ఆర్ నడింపల్లె గ్రామంలో శనివారం కనులపండవుగా ఉట్లోత్సవం మరియు వినాయక నిమర్జనం జరిగింది. మేళతాళాల నడుమ పురవీదుల్లో ఊరేగింపు నిర్వహించి అంబేద్కర్ సర్కిల్ లో యువతి యువకులు రంగులు చల్లు కొని వైభవం గా నిర్వహించుకున్నారు . అనంతరం యువతి యువకులు కోలా హాలంగా ఉట్టి కొట్టె కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలకేంద్రం గ్రామాల్లోని పెద్దలు, గ్రామస్తులు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.నిమిజ్జనం వేడుకల్లో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్సై డి. రమేష్ బాబు పోలీస్ బందోబస్త్ నిర్వహించారు. సాయంత్రం చెరువులో స్వామి వారిని నిమార్జనం చేశారు.

# ఆటో డ్రైవర్లకు పోలీసుల కౌన్సెలింగ్



**రామసముద్రం సెప్టెంబర్ 6 మనసాక్షి**

అన్నమయ్యజిల్లా పోలీస్‌స్టేషన్‌లో ఆటో డ్రైవర్లకు ఎస్సై డి. రమేష్ బాబు శనివారం కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా ఎస్సై రమేశ్ బాబు ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ జాగ్రత్తలు, అతివేగంతో ఆటో నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అలాగే ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, సమాజ పట్ల ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉండాలన్నారు . ఈ సమావేశం లో ఎస్సై డి. రమేష్ బాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల



**కేతేపల్లి సెప్టెంబర్ 6 మనసాక్షి.**

కేతేపల్లి మండలంలోని ఎంపీటీసీ, జెడ్పీటీసీ డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా, డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాను మండల ప్రజా పరిషత్ లోను,, కేతేపల్లి మండలంలోని 16 గ్రామ పంచాయతీలలో నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రదర్శించడం జరిగిందని కేతేపల్లి ఎంపీడీవో బి శ్రీనివాసరావు తెలిపారు. కేతేపల్లి మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేతేపల్లి మండలంలో 11 ఎంపిటిసిలు, 01 జెడ్పిటిసి ఎన్నికలకు గాను 55 పోలింగ్ కేంద్రాలను ఉన్నాయని, మండలంలోని మొత్తం ఓటర్ల సంఖ్య 31,084 అందులో పురుషులు 15,136 స్త్రీలు 15947 ఇతరులు 1 ఉన్నారని ఆయన వివరించారు. ఓటర్లు జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల ఆరో తారీకు నుండి ఎనిమిదో తారీకు వరకు స్వీకరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జి. నాగమణి, సీనియర్ అసిస్టెంట్ అరుణ, జూనియర్ అసిస్టెంట్లు కే. సతీష్ కుమార్,, ఏ. మాధవి తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ భూములు కబ్జా చేస్తే చర్యలు



**రామసముద్రం, సెప్టెంబర్6, మనసాక్షి**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం ఆర్ నడింపల్లె గ్రామ పంచాయతీ బల్లసముద్రం గ్రామ సమీపంలో వెలిసిన అతి పురాతన శ్రీ వాళీశ్వర స్వామి దేవాలయానికి సంబందించిన భూములను దేవాదాయ ఈవో రమణ ఆధ్వర్యంలో శనివారం రెవిన్యూ అధికారులు సర్వే నిర్వహించారు.తాము నిర్వహించిన సర్వే నివేదికను కలెక్టర్ కు అందజేస్తామని ఈవో రమణ తెలిపారు. దేవాదాయ శాఖకు చెందిన భూములను కబ్జాలు చేస్తే చట్టపరమైన చర్యలు తో పాటు వారిపై కేసులు అయితాయని హెచ్చరించారు. ఈ సర్వేలో పాల్గొన్న ఈవో రమణ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ ఓటర్ల జాబితా ప్రదర్శన

**అడవిదేవులపల్లి సెప్టెంబర్ 06 మన సాక్షి:**



తెలంగాణ ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం శనివారం ఎంపీటీసీలు,జడ్పిటిసి యొక్క పోలింగ్ కేంద్రాల వారిగా డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ల జాబితాను డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాను ఎంపీడీవో కార్యాలయంలో పబ్లికేషన్ చెయ్యడం జరిగిందని,ఎంపీడీవో మాతంగి రమేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాలు ఎంపీడీవో కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని,5 ఎంపీటీసీలు,1 జడ్పీటీసీ,14 వేల ఓటర్లు,26 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటిని పరిశీలించి,2025 సెప్టెంబర్ 06 నుండి 2025 సెప్టెంబర్ 08 వరకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఎండి మోసిబిన్ మహమ్మద్,ఏపీఓ సూరా నాయక్,పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీనివాస్,ఇంచార్జ్ ఈసీ రాధ,టిఏ వినోద్,జూనియర్ అసిస్టెంట్ శంకర చారి,తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్ లు మధు,హరి,మగ్త, చిన్న,రామ్మూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీల ఓటర్ల జాబితా ప్రదర్శన

**కంగ్టి, సెప్టెంబర్ 06, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల ఎంపీడీవో కార్యాలయంలో 12 ఎంపిటిసిల స్థానాలకు సంబంధించిన శనివారం ఫోటోలతో కూడిన ఓటర్ల జాబితాను ప్రదర్శించినట్లు ఎంపీడీఓ సత్తయ్య,ఎంపిఓ సుభాష్ తెలిపారు. ఆయా ఎంపిటిసి స్థానాల్లో జాబితాలు స్థానిక గ్రామపంచాయతీలలో అందుబాటులో ఉందని చెప్పారు.


" రేపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం "

ఎంపీటీసీ ఎన్నికల సందర్భంగా సోమవారం ఉదయం 11 గంటలకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ సత్తయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటరు జాబితా తయారీ ప్రచురణ పోలింగ్ కేంద్రాల సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే సమావేశంలో వచ్చి తెలుపాలని కోరారు.

# సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామ పాలన

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట సెప్టెంబర్ 6 మనసాక్షి**



ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామ పాలన అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రామ పాలన అధికారుల కౌన్సెలింగ్ లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కౌన్సిలింగ్ పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని,అభ్యర్థి సొంత నియోజకవర్గం కాకుండా వేరే నియోజకవర్గంలో ఖాళీల జాబితా ప్రదర్శిస్తూ వారి ఐచ్చికాల మేరకు పోస్టింగ్ లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. నియామక పత్రాలు తీసుకున్న గ్రామ పాలన అధికారులు భాద్యతగా విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# ఉపాధ్యాయులకు సన్మానం

**రామసముద్రం సెప్టెంబర్6 మనసాక్షి**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తూర్పునందు శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఎం ఈ ఓ 2ఆంజనేయులు హెచ్ ఎం హేమలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హెచ్ ఎం ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించి,ఎం ఈ ఓ 2ఆంజనేయులు, ఉపాధ్యాయులు సి ఆర్ పి అనిత ను చిరు సత్కారంతో ప్రధానోపాధ్యాయురాలు హేమలత శాలువలు కప్పి,పూలహారాలతో ఘనంగా సన్మానం చేశారు . ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, హెచ్ ఎం హేమలత ఉపాధ్యాయులు,సిఆర్పి అనిత పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు

## పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి

**నల్లగొండ. సెప్టెంబర్ 6. మన సాక్షి.**



నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్చుకోలేక బిజెపి-బీఆర్ఎస్ నాయకులు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి విమర్శించారు. శనివారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో నల్గొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని వ్యక్తిగతంగా విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. నల్లగొండ పట్టణంలోని 1 నెంబర్ వినాయక విగ్రహం వద్ద గణేష్ నిమజ్జనం రోజు బిజెపి జిల్లా అధ్యక్షుడితో పాటు మాజీ ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు పట్ల తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వారిద్దరి దిగజారుడు రాజకీయాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉత్సవ కమిటీ ఆహ్వానంతో నిమజ్జనం రోజు ఒకటో నెంబర్ విగ్రహం వద్దకు రావడం జరిగిందని అన్నారు.

మంత్రి మాట్లాడుతుండగా తనను పైకి పిలవలేదని అక్కసుతో బిజెపి జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి ఘర్షణ వాతావరణం సృష్టించాడని ఆరోపించారు. విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కమిటీ సభ్యుడు కుసుకుంట్ల రాజిరెడ్డి,మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూపా అశోక్ సుందర్, నాయకులు బొజ్జ శంకర్, సురిగి వెంకన్న గౌడ్,యూత్ కాంగ్రెస్ నల్గొండ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, కంచర్ల ఆనంద్ రెడ్డి, ఇటికాల శ్రీనివాస్, పిల్లి యాదగిరి యాదవ్, పెండెం పాండు,ఎగ్గడి సుజాత, బొబ్బిలి స్వరూప రెడ్డి, పిల్లి రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలను కాపాడిన తోటి గౌడన్నలు

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 06, మన సాక్షి:**



ప్రాణాలకు తెగించి తాటి చెట్టుపై తల కిందులుగా వేలాడుతున్న ఒక గీత కార్మికుడిని తోటి కార్మికులు కాపాడిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లాలో సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. జిల్లాలోని సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన కొండూరు పెద్ద చంద్రయ్య వయసు (60) రోజు వారి లాగే గీత పనిమీద ఉదయం 9 గంటల ప్రాంతాన తాటి చెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు మోకు పట్టు తప్పడంతో తల కిందులుగా అక్కడే చెట్టుకు వేలాడాడు. అదే సమయంలో అక్కడకు దగ్గరలో ఉన్న తోటి గౌడన్నలు బాధితుని శబ్దాలను గ్రహించి అక్కడికి వెళ్లారు.తాటి చెట్టుపై కిందికి వేలాడుతున్న చంద్రయ్యను చూసి తోటి గీత కార్మికులు తాటి చెట్టు ఎక్కి గంటన్నర సేపు శ్రమించి చంద్రయ్యను సురక్షితంగా కిందకు దింపారు.ప్రాణాలకు తెగించి తోటి కార్మికుడిని కాపాడిన తొర్పునూరి ఇస్తారి,కొండూరు యాదయ్య,కందుల లింగయ్య,నాతి కృష్ణయ్య,కొండూరి కృష్ణయ్య,లను గ్రామస్తులు అభినందించారు.

## జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీతలను సన్మానం

**చింతపల్లి. సెప్టెంబర్ 6 మన సాక్షి..**



చింతపల్లి మండల పరిధిలోని (మాల్ ) వీటి నగర్ గొడకొండ్ల గ్రామ పంచాయతీ పరిధిలో గల జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎండి అన్వర్, స్కూల్ అసిస్టెంట్ హిందీ పండిట్ , నల్ల నరసింహ స్కూల్ అసిస్టెంట్ తెలుగు పండిట్ లు ఎంపికై నల్లగొండ జిల్లా కేంద్రంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చే శుక్రవారం అవార్డు అనుకున్నారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో విద్యార్థులు, అధ్యాపకులు జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీతలకు చిరు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ విద్యార్థులు గా తీర్చిదిద్దుతున్న జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీతలు మునుముందు విద్యార్థులకు మరిన్ని సేవలు అందించి రాష్ట్ర స్థాయిలో అవార్డు పొందాలని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీటి నగర్ నుండి ఇరువురు ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ అవార్డు రావడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. మును ముందు విద్యా వ్యవస్థకు మరిన్ని సేవలు అందించి రాష్ట్ర స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆమె కోరారు. అనంతరం పాఠశాల విద్యార్థులు, అధ్యాపక బృందం, పాఠశాల సిబ్బంది, మధ్యాహ్న భోజన సిబ్బంది వారికి పూలమాలు వేసి శాలవాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా నాయకులు హెూలే సుధీర్ బాబు, పాఠశాల అధ్యాపకు బృంద, విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 8న సూర్యాపేట కలెక్టర్ ముట్టడి

**సూర్యాపేట రూరల్,06 సెప్టెంబర్ మనసాక్షి**



కాంగ్రెస్ ప్రభుత్వంవికలాంగుల కు వృద్ధులకు ,వితంతువులకు ,ఒంటరి మహిళలకు ,బీడీ కార్మికులకు ,గీత కార్మికులకు అసెంబ్లీ ఎన్నికల సమయంలో పెన్షన్ పెంచుతామని చెప్పి దాదాపు ఏడాదిన్నర పాలన పూర్తయిన నేటికీ వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్ పెంచని తీరు ని నిరసిస్తూ త్వరలోనే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించ తలపెట్టిన వికలాంగుల చేయూత పెన్షన్ దారుల మహా గర్జన సదస్సును విజయవంతం చేయుటకై పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారంసూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయ ముట్టడిని ఈనెల 8న నిర్వహిస్తున్న ఈ ముట్టడి కార్యక్రమానికి పెన్షన్ దారులుఅధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చింత సతీష్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు.

## జర్నలిస్ట్ భాస్కర్ మృతి పట్ల ఎమ్మెల్యే దిగ్భ్రాంతి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 6, మన సాక్షి:**



మిర్యాలగూడ టీవీ 5 రిపోర్టర్ దండ భాస్కర్ శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి.. మిర్యాలగూడలోని భాస్కర్ పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తక్షణ సహాయంగా వారి కుటుంబానికి 50 వేల రూపాయలు నగదు అందజేశారు. భాస్కర్ అకాల మరణం బాధాకరమైన విషయం అన్నారు. ఇద్దరి కుమార్తెలకు తండ్రి లేని లోటు తీర్చలేనిదని, వారికి అండగా ఉంటానని మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, డిసిసి కార్యదర్శి చిలుకూరి బాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు రామకృష్ణ, బండి యాదగిరిరెడ్డి పలువురు జర్నలిస్టులు తదితరులు ఉన్నారు.

## నేడు శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం మూసివేత

**సూర్యాపేట సెప్టెంబర్ 6 మనసాక్షి**



జిల్లా కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆదివారం సాయంత్రం మూసివేయునట్లు ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాల చార్యులు కార్యనిర్వాహణాధికారి ఏరువ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి 9-56 నిమిషముల నుండి అర్ధరాత్రి 1- 26 నిమిషముల వరకు సంపూర్ణ రాహుగ్రస్త చంద్రగ్రహణం ఉన్నందువలన ఆదివారం మధ్యాహ్నం ఆలయం మూసివేసి తిరిగి సోమవారం తెల్లవారుజామున 6 గంటలకు ఆలయమును తెరిచి సంప్రోక్షణా కార్యక్రమములు, తిరుమంజన స్నపనములు నిర్వహించి తదనంతరం ఉదయం 9 గంటల తరువాత భక్తులకు దర్శనములు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు నిర్వహించే అన్ని ఆర్జిత సేవలు, వాహన పూజలు రద్దు చేసినట్టు వారు తెలిపారు.

## విగ్రహా ప్రతిష్ట పోస్టర్ ఆవిష్కరణ

**రామసముద్రం సెప్టెంబర్ 6 మనసాక్షి**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ మట్లవారిపల్లె గ్రామంలో కొలువైన సిగరేశ్వర, బత్తేశ్వర ఆలయంలో శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి శ్రీదాస శ్రీ భక్త కనక దాసు విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన పత్రికను కురబ, కురువ భాందవులు ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో కురబ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ 5-10 -25 ఆదివారం తిరుపతి లో శ్రీ దాస శ్రీ భక్త కనకదాసు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని మన కురబ, కురవ భాందవులు తప్పక వచ్చి విజవంతం చేయాలన్నారు. బావి తరాలకు మన జాతీ చరిత్రను తెలియజేద్దాం, మన ఉనికిని కాపాడుకుందాం మన ఐక్యతను చాటి చెబుదాం అని అన్నారు. ప్రతి కమ్యూనిటీ లో ఐక్యతగా ఉన్నారని మనం కూడా ఒక తాటి పై ఉండి మన హక్కులు కాపాడుకుందాం. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ వల్లి గట్ల వెంకటరమణ, మంగిరి రెడ్డెప్ప,స్టేట్ బిసి జనరల్ సెక్రటరీ గెవన్న,కాంట్రాక్టర్ రవీంద్ర శంకర,రుయా మల్లి, కోవా కృష్ణ మూర్తి, ఎంపిటీసీ రెడ్డెప్ప, మాజీ సర్పంచ్ రెడ్డిశేఖర్, సిపిఐ నాగప్ప, చెంగప్ప,మధు ఉపసర్పంచ్ దొరబాబు, విజయ్, ఈశ్వర్, నాగరాజ,దేవన్న పూజారి, పూజారి శివ శంకర తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు సన్మానం



**నల్లగొండ సెప్టెంబర్ 6 మనసాక్షి.**

కేసీ గుప్త జయంతి వాసవి వారోత్సవాల సందర్భంగా ఆరవ రోజు శనివారం రోజు వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ కపుల్స్ నల్గొండ ఆధ్వర్యంలో శనివారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ క్లబ్ అధ్యక్షులు గజవెల్లి ప్రసన్న, సత్తయ్య నివాసంలో శనివారం గజవెల్లి కరుణ ,జన్మదిన ము సందర్భంగా ఆమె సహకారంతో జర్నలిస్టులను ఘనంగా సహకరించి బహుమతిని అందజేశారు. టీవీ.99 మీడియా ప్రతినిధి కోటగిరి రామకృష్ణ , సాక్షి ఫోటో జర్నలిస్టు కంది బజరంగ్ ప్రసాద్ ,మన సాక్షి జర్నలిస్ట్ సోమచంద్రశేఖర్ , ఐబీసీ ఫోటో జర్నలిస్ట్ రవి, ఐ బి సి ఫోటో జర్నలిస్టు మధు మన తెలంగాణ జర్నలిస్టు దండంపల్లి రవి లను శాలువాలతో ఘనంగా సన్మానించి బహుమతు లను అందజేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధికారులు డిపిఓ గోపికృష్ణ, రీజియన్ చైర్మన్ రీజియన్ 3 కొమినిశెట్టి రమాదేవి జోన్ చైర్మన్ గజవెల్లి సత్తయ్య జోన్ 2 రీజియన్ 3 కొమ్మిరిశెట్టి రమాదేవి జోన్ చైర్మన్ గజవెల్లి సత్తయ్య జోన్ 2 రీజియన్ 3 డిస్టిక్ వి 104ఏ వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ నల్గొండ అధ్యక్షులుగజవెల్లి ప్రసన్న, కార్యదర్శి వనమా పద్మ కోశాధికారి ఉప్పల నాగలక్ష్మి పూర్వాధ్యక్షులు వనమా లక్ష్మయ్య మురారి షే ట్టి కృష్ణయ్య, కలకొండ పెంటయ్య , సింగిరి కొండ గోవర్ధన్, వనమా మనోహర్ క్లబ్ సభ్యులు, సోమచంద్రశేఖర్ , ఇడుకులా నరసింహ, బండారు సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఓటమి భయం తోనే స్థానిక ఎన్నికలు నిర్వహిచడం లేదు

**శాలిగౌరారం సెప్టెంబర్ 6 మనసాక్షి**

స్థానిక సంస్థల ఎన్నికలు పెడితే ఇప్పుడు ప్రజలు అందరు కెసిఆర్ గారికి ఓట్లు వేస్తారు అని సీఎం రేవంత్ రెడ్డి బయపడుతున్నాడు, అని బిఆర్ఎస్వీ శాలిగౌరారం మండల అధ్యక్షులు మహేశ్వరం వెంకన్న అన్నారు. సర్పంచ్ ఎంపీటీసీ ల పదవి కాలం అయిపోయి దాదాపు రెండు ఏండ్లు కావొస్తున్నా ఇంకా ఎన్నికలు పెట్టకుండా రేవంత్ రెడ్డి కాలయాపన చేస్తున్నాడు ఆరు గెరెంటీలు అని ప్రజలను మోసం చేసి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడం లో విఫలం అయింది రైతు లకు యూరియా దొరక ఇబంది పడుతుంటే రేవంత్ రెడ్డి యూరియా దొరుకుంతుంది అని కావాలనే రైతుల ఆందోళనలు చేస్తున్నారు అనడం సిగ్గుచేటు కెసిఆర్ గారు లక్ష ఎకరాకు కాళేశ్వరం ద్వారా నీళ్లు ఇస్తే నువ్వు కాళేశ్వరం లో అవినీతి జరిగింది అని దొంగ సాకులు చెప్పి కాళేశ్వరం మీద కమిషన్ వేసి కెసిఆర్ గారిని బదనాం చేయాలని చూస్తుండు ఇది కాళేశ్వరం కమిషన్ కాదు కాంగ్రెస్ కమిషన్ మోడీ రేవంత్ రెడ్డి ఆడుతున్న డ్రామా అని ప్రజలకు తెసులు తెలంగాణ లో ఏ ఎన్నికలు పెట్టిన ప్రజలు కెసిఆర్ గారికి ఓట్లు వేస్తానికి రెడీగా ఉన్నారు.

## జర్నలిస్ట్ భాస్కర్ భౌతిక కాయానికి భాస్కర్ రావు నివాళి



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 06, మన సాక్షి :**

టీవీ-5 రిపోర్టర్ దండ భాస్కర్ (51) సేవలు చిరస్మరణీయమని మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. దండ భాస్కర్ హఠాన్మరణం పట్ల ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శనివారం ఈదులగూడ కాలనీలో భాస్కర్ నివాసం వద్ద ప్రజల సందర్శనార్థం ఉంచబడిన భౌతిక కాయాన్ని భాస్కర్ రావు సందర్శించి శ్రద్ధాంజలి ఘటించి పూలమాలతో నివాళి అర్పించారు. ఆయన వెంట పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, సాధినేని శ్రీనివాస్ రావు, ఎండీ షోయబ్,పల్నాటి జానకి రెడ్డి, తిరందాస్ విష్ణు, పునాటి లక్ష్మీనారాయణ, నల్లగంతుల నాగాభుషణం, సుధీర్ కుమార్, గణేష్, విలేకరులు తదితరులు ఉన్నారు.

## నరసింహారావు కుటుంబానికి పార్టీ అండ

**నడిగూడెం, సెప్టెంబర్ 06,మన సాక్షి:**

రత్నవరం గ్రామానికి చెందిన మొలుగూరి నరసింహారావు విద్యుత్ ఘాతంతో మృతి చెందటం అత్యంత బాధాకరమని కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. శనివారం నడిగూడెం మండలంలోని రత్నవరం గ్రామంలోని నిర్వహించిన నరసింహారావు పెద్ద కర్మలో కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నరసింహారావు మృతి చెందటం గ్రామానికి,పార్టీకి తీరని లోటని అన్నారు .నరసింహారావు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పగడాల పద్మా ప్రభాకర్ రెడ్డి,రామిని విజయవర్ధన్ రెడ్డి,పసుపులేటి వినయ్ వర్ధన్ బాబు,గ్రామ శాఖ అధ్యక్షులు సోమగాని రవి,మాజీ ఉపసర్పంచ్ మొలుగూరి ఉపేందర్,కలకొండ ఉపేందర్, గంటె పంగు విజయ్ దున్న శ్రీకాంత్ దున్న శ్రీను దాట్ల నాగేశ్వరరావు నెమ్మది స్వామి సాయి చీమట నాగరాజు సుభాని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరు నివాళులర్పించారు

## సంతోషి మాత దేవాలయం మూసివేత

**సూర్యాపేట సెప్టెంబర్ 6 మనసాక్షి**




సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయం ఆదివారం సాయంత్రం మూసివేయనట్లు దేవాలయం అధ్యక్ష , కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం రాత్రి 9-56 నిమిషముల నుండి అర్ధరాత్రి 1- 26 నిమిషముల వరకు సంపూర్ణ రాహుగ్రస్త చంద్రగ్రహణం ఉన్నందువలన ఆదివారం ఉదయం 11 గంటల వరకు తెరిచి వుంచి ఆ తదుపరి ఆలయం మూసివేసి తిరిగి సోమవారం ఉదయం 6 గంటలకు ఆలయమును తెరిచి సంప్రోక్షణా కార్యక్రమములలో బాగంగా దేవాలయంలో వేంచేసియున్న శ్రీ సంతోషిమాత, శ్రీ సత్య సాంబశివుడు, శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ క్షేత్రపాలక ఆంజనేయస్వామి, శ్రీ మానస దేవి, శ్రీ సంతాన నాగదేవత, నవగ్రహాలకు అభిషేకం నిర్వహించి నిర్వహించి తదనంతరం ఉదయం 9 గంటల తరువాత భక్తులకు దర్శనము ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం వేళ భక్తులు నిర్వహించే అష్టోత్తర, కుంకుమార్చనలు రద్దు చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 11 వరకు యధావిధిగా పూజలు నిర్వహించనున్నందున భక్తులు సహకరించాలని తెలిపారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.



# క్వీన్ ఈజ్ బ్యాక్..



స్వీటీ సినిమా ప్రమోషన్స్‌లో స్వీటీ దూరంగా ఉన్నా.. డార్లింగ్ ప్రభాస్ మాత్రం ముందుకొచ్చారు. రేపు థియేటర్స్‌లో రిలీజ్ కాబోతున్న 'ఘాటి' మూవీ చిత్రానికి సంబంధించిన రిలీజ్ గ్లింప్స్‌ని రిలీజ్ చేశారు ప్రభాస్. అనుష్క లీడ్ రోల్‌లో నటించిన ఘాటి చిత్రానికి క్రిష్ దర్శకత్వం వహించారు. కేవలం ఆన్ లైన్ ప్రమోషన్స్‌కి మాత్రమే పరిమితం అయిన అనుష్క సినిమా రిలీజ్ గ్లింప్స్‌ని ప్రభాస్ రిలీజ్ చేయడం ఆసక్తిగా మారింది. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ నిర్మించడంతో.. ఆ బ్యానర్ ప్రభాస్‌కి సొంత బ్యానర్ లెక్క కాబట్టి.. ప్రమోషన్స్‌లోకి దిగిపోయారు. తన గురించి తాను చెప్పుకోవడం కాదు.. తాను నటించిన సినిమాలే చెప్తుంటాయి. బాహుబలి, అరుంధతి, వేదం, మిర్చి, రుద్రమదేవి వంటి చిత్రాలతో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందిన అనుష్క.. లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు పెట్టింది పేరు.

లాంగ్ గ్యాప్ తరువాత 'ఘాటి' సినిమా తో ప్రేక్షకుల ముందు కొస్తుంది. సెప్టెంబర్ 05న ఈ మూవీ ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతుంది.

క్రియేటివ్ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి 'ఘాటి' చిత్రానికి దర్శకత్వం వహించగా.. అనుష్కశెట్టి, విక్రమ్ ప్రభు, జగపతిబాబు, చైతన్యరావు, విటివి గణేష్ తదితరులు కీలకపాత్రల్లో కనిపించారు. పాన్ ఇండియా రేంజ్‌లో తెలుగు, తమిళ, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో రిలీజ్ కాబోతున్న ఈమూవీ ప్రమోషన్స్ విషయంలో వెనుకబడిందనే చెప్పాలి. ఈ మధ్య కాలంలో సినిమాని పూర్తి చేయడం ఒక ఎత్తైతే.. ప్రమోషన్స్ మరో ఎత్తు.. ఇలాంటి తరుణంలో ప్రమోషన్స్‌కి దూరంగానే ఉంది అనుష్క. నేరుగా కాకుండా.. కేవలం ఆన్ లైన్‌లో మాత్రమే ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది అనుష్క.

అయితే స్వీటీని సపోర్ట్ చేస్తూ రంగంలోకి దిగారు డార్లింగ్ ప్రభాస్. ఆయన చేతుల మీదుగా నేడు (సెప్టెంబర్ 04) ఘాటి రిలీజ్ గ్లింప్స్‌ని రిలీజ్ చేశారు. యూవీ క్రియేషన్ అంటే ప్రభాస్‌కి సొంత బ్యానర్ లెక్క కాబట్టి.. ప్రమోషన్స్‌లోకి దిగిపోయారు ప్రభాస్. అయితే ఉదయం 11.16 నిమిషాలకు గ్లింప్స్ రిలీజ్ చేస్తామని యూవీ క్రియేషన్స్ ప్రకటించినా ఎప్పటిలాగే కాస్త ఆలస్యం చేస్తూ గ్లింప్స్‌ని రిలీజ్ చేశారు. 1.21 నిమిషాల నిడివితో ఉన్న ఈ రిలీజ్ గ్లింప్స్‌లో అనుష్క ఊచకోత చూపించింది. క్రిష్ దర్శకత్వ ప్రతిభకు అద్దం పట్టేవిగా ఉన్నాయి షాట్స్. స్టార్టింగ్‌లో కర్రతిప్పే షాట్ కానీ.. కొడవలి పట్టుకుని బస్సువెనుక నడిచి వెళ్లే షాట్ కానీ.. అనుష్కలో వీరత్వం కనిపిస్తోంది. తల తెగ్గోసి.. ఆ తలను పట్టుకుని నడిచి వస్తున్న సీన్‌తో 'ఘాటి'లో ఊచకోత ఉండబోతుందని చెప్పకనే చెప్పింది. వాళ్లు ఊరుకోరు.. వీళ్లు ఊరుకోరు అంటే.. నేను ఊరుకోను అంటూ చివర్లో అనుష్క చెప్పిన మాస్ డైలాగ్ హైలైట్‌గా నిలిచింది. క్రిష్ టేకింగ్ 'ఘాటి'పై అంచనాలు పెంచేస్తుంటే.. జగపతిబాబు, విక్రమ్ ప్రభుల పాత్రలు ఘాటికి అదనపు బలంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా యాక్షన్ ఎపిసోడ్స్ అయితే మాస్ ఆడియన్స్‌కి ఆకట్టుకునేట్టుగా ఉన్నాయి. ఈ సినిమాతో క్వీన్ ఈజ్ బ్యాక్ అంటూ అనుష్క ఫ్యాన్స్ కామెంట్ల మోత మోగిస్తున్నారు. విక్రమ్ ప్రభు ఈ సినిమాతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చారు. ఈ సినిమాలో అనుష్కకి జోడీగా నటించారు విక్రమ్ ప్రభు.

# మోదీ తర్వాత స్థానంలో ఎన్టీఆర్..

## టాప్-10లో పవన్ మహేష్...



ఆగస్టు నెలలో భారత్‌లో ఎక్కువగా చర్చించబడిన ప్రముఖుల జాబితాను ట్విట్టర్ ఎక్స్ విడుదల చేసింది. ఈ జాబితాలో ప్రధాని నరేంద్ర మోదీ మొదటి స్థానంలో ఉండగా, ఎవరూ ఊహించని విధంగా టాలీవుడ్ హీరో జూనియర్ ఎన్టీఆర్ రెండవ స్థానంలో నిలిచారు. విజయ్, పవన్ కళ్యాణ్ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. మహేష్ బాబు, రజనీకాంత్ కూడా టాప్-10 జాబితాలో చోటు సంపాదించారు. ఎవరెవరు ఏ పొజిషన్ లో ఉన్నారంటే..?

సోషల్ మీడియాలో ఎప్పుడూ ఎవరో ఒకరి గురించి చర్చలు జరుగుతూనే ఉంటాయి. నెట్టింట ఎక్కువగా రాజకీయ నాయకులు, సినీ సెలబ్రిటీలు, క్రికెటర్లకు సంబంధించిన డిస్కషన్స్ జరుగుతుంటాయి. గత నెలలో భారత ప్రధాని నరేంద్ర మోదీ, టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ గురించి నెటిజన్లు అత్యధికంగా మాట్లాడుకున్నట్లు తెలుస్తోంది. ఆగస్టు నెలలో ఇండియాలో ఎక్కువగా మాట్లాడుకున్న ప్రముఖుల జాబితాలో వీరిద్దరూ టాప్ లో ఉన్నట్లు ట్విట్టర్ ఎక్స్ తెలిపింది.



సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ ఎక్స్ ప్రతీ నెల, ప్రతీ ఏడాది నెట్టింట అత్యంత ఎక్కువగా మాట్లాడుకున్న సెలబ్రెటీల లిస్ట్ రిలీజ్ చేస్తూ ఉంటుంది. తాజాగా 2025 ఆగస్టు నెల టాప్-10 జాబితాను విడుదల చేసింది. ఇందులో ప్రైమ్ మినిస్టర్ నరేంద్ర మోదీ అగ్ర స్థానంలో నిలిచారు. ఆ తర్వాతి స్థానంలో మ్యాన్ ఆఫ్ మాసెస్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఉన్నారు. థర్డ్ ప్లేస్ లో దళపతి విజయ్ ఉంటే, నాలుగో స్థానంలో పవన్ కళ్యాణ్ ఉన్నారు. భారత క్రికెటర్, టెస్ట్ టీం కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఐదో ప్లేస్ లో కొనసాగారు.




ఇండియా వైడ్ గా ఎక్కువగా మాట్లాడుకున్న ప్రముఖుల లిస్టులో టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు 8వ స్థానంలో ఉంటే, 9వ ప్లేస్ లో టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఉన్నారు. చివరగా తమిళ సూపర్ స్టార్ తలైవర్ రజనీకాంత్ టాప్-10లో చోటు సంపాదించారు. గత నెలలో ఎక్స్ లో నెటిజన్లు ఎక్కువగా ఈ పదిమంది గురించే మాట్లాడుకున్నట్లు సంస్థ తెలిపింది.

మోస్ట్ టాక్డ్ ఇండియన్ సెలబ్రిటీల టాప్ 10 లిస్టులో ఐదుగురు సినీ ప్రముఖులు ఉండటం గమనార్హం. ఆశ్చర్యకరంగా ఈ జాబితాలో బాలీవుడ్ నుండి ఒక్కరు కూడా లేరు. టాలీవుడ్ నుండి ముగ్గురు, కోలీవుడ్ నుంచి ఇద్దరు సెలబ్రిటీలు ఉన్నారు. అలానే ఇద్దరు పొలిటీషియన్స్, ముగ్గురు క్రీడాకారుల గురించి అత్యధికంగా మాట్లాడుకున్నారు.

RRR సినిమాతో గ్లోబల్ ఆడియన్స్ ప్రశంసలు అందుకున్న తారక్.. లాస్ట్ ఇయర్ దేవర చిత్రంతో మరో బ్లాక్ బస్టర్ ను తన ఖాతాలో వేసుకున్నారు. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఆయన నటిస్తున్న డ్రాగన్ మూవీ మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ లో ఒకటిగా మారింది. నిత్యం ఏదొక విధంగా ఈ సినిమా గురించి చర్చలు జరుగుతూనే ఉన్నాయి. జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్ డెబ్యూ 'వార్ 2' సినిమా ఆగస్టు నెలలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ నేపథ్యంలోనే ఆయన గురించి నెట్టింట ఎక్కువగా మాట్లాడుకున్నారని భావించవచ్చు.

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ రాజకీయ పార్టీ స్థాపించిన సంగతి తెలిసిందే. తమిళనాడు సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయడానికి సమాయత్తం అవుతున్నారు. సినిమాలకు స్వస్తి చెప్పి పూర్తిగా ప్రజాసేవకు పరిమితం అవుతానని ప్రకటించారు. ప్రస్తుతం ఆయన జన నాయకుడు అనే తమిళ చిత్రంలో నటిస్తున్నారు. ప్రస్తుతానికి ఇదే ఆయన చివరి సినిమాగా ప్రచారం చేయబడుతోంది. ఆగస్టు నెలలో విజయ్ తన పార్టీ మీటింగ్ నిర్వహించారు. ఇవన్నీ ఆయన్ని ట్విట్టర్ లో ట్రెండింగ్ లో నిలిపాయని అనుకోవచ్చు.

# అల్లరోడి మందు గోలేంటి?..



టాలీవుడ్ హీరో అల్లరి నరేష్ చాలా కాలంగా సాలిడ్ హిట్టు కోసం కష్టపడుతున్నారు. కాస్త గ్యాప్ తీసుకొని 'ఆల్కహాల్' అనే సినిమాతో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతున్నారు. ఇప్పటికే రిలీజైన టైటిల్ గ్లింప్స్ ఆకట్టుకోగా.. తాజాగా ఈ మూవీ టీజర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. 'ఆల్కహాల్' సినిమాలో అల్లరి నరేష్ సరసన రుహానీ శర్మ హీరోయిన్ గా నటిస్తున్నారు. నిహారిక ఎన్ఎమ్, సత్య కీలక పాత్రలు పోషిస్తుండగా.. గిరీష్ కులకర్ణి, హర్షవర్ధన్, చైతన్య కృష్ణ, రవీంద్ర విజయ్, రఘుబాబు, వెంకటేష్ కాకుమాను, కిరీటి, హరితేజ, సూర్య భగవాన్ దాస్, ఫ్లోరా జాకబ్ తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. 'ఫ్యామిలీ డ్రామా' ఫేమ్ మెహర్ తేజ్ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. టీజర్ చూస్తుంటే అల్లరోడు ఈసారి డార్క్ కామెడీ థ్రిల్లర్ తో రాబోతున్నాడని తెలుస్తోంది. "లక్షలు లక్షలు సంపాదిస్తావ్.. మందు తాగవ్.. ఇంకెందుకురా నీకు ఈ బతుకు" అంటూ అల్లరి నరేష్ తో సత్య చెప్పే డైలాగ్ తో 'ఆల్కహాల్' టీజర్ ప్రారంభమవుతుంది. టైటిల్ తగ్గట్టుగానే మందు చుట్టూ అల్లుకున్న సన్నివేశాలతో ఈ టీజర్ కట్ చేశారు. మందు అల్లరి నరేష్ జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది.. తాగడానికి ముందు, తాగిన తరువాత అతని ప్రవర్తన ఎలా ఉంటుంది.. అతని పాత్ర స్వభావం ఏంటి అనేది శాంపిల్ గా చూపించారు. మిగతా ప్రధాన పాత్రధారుల క్యారెక్టర్స్ ను కూడా పరిచయం చేశారు.

ఇప్పటివరకూ తన కామెడీతో ప్రేక్షకులను నవ్వించిన అల్లరి నరేష్.. ఈసారి మాత్రం సీరియస్ గా ఉంటూ జనాలని నవ్వించే ప్రయత్నం చేస్తున్నారని అర్థమవుతోంది. సూటు బూటు వేసుకొని కాస్త కొత్తగా కనిపించారు. సత్య నవ్వించే పాత్ర పోషించారు. టీజర్ చివర్లో మందు తాగిన తర్వాత అందర్నీ చంపేస్తానంటూ సినిమాపై ఇంట్రెస్ట్ క్రియేట్ చేశారు. బ్యాగ్రౌండ్ స్కోర్, విజువల్స్ సినిమా మూడ్ కి తగ్గట్టుగా ఉన్నాయి. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్ పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గిబ్రాన్ సంగీతం సమకూరుస్తున్న ఈ చిత్రానికి చేతన్ భరద్వాజ్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు. జిజు సన్నీ సినిమాటోగ్రాఫర్ గా, ఎడిటర్ గా నిరంజన్ దేవరమానే వర్క్ చేస్తున్నారు. 2026 జనవరి 1న ఈ చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు.

# ఇదెప్పుడు చూడలేదే..

సినీ ఇండస్ట్రీలో ఇటీవల కాలంలో డైరెక్టర్ కమ్ యాక్టర్స్, యాక్టర్స్ కమ్ డైరెక్టర్లు ఎక్కువైపోయారు. ఒకప్పుడు మెగా ఫోన్ పట్టి సినిమాలు తీసిన దర్శకులు, ఇప్పుడు ముఖానికి మేకప్ వేసుకొని కెమెరా ముందుకు వస్తున్నారు. తమ నటనతో వెండితెరపై అలరించిన పలువురు యాక్టర్స్.. మెగా ఫోన్ పట్టుకొని డైరెక్షన్ చేస్తున్నారు. ఈ క్రమంలో అప్పుడప్పుడు నిర్మాతలు కూడా బిగ్ స్క్రీన్ మీదకు వస్తున్నారు. ఏదొక సీన్ లో కనిపించడానికి ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. అయితే టాలీవుడ్ నిర్మాత బన్నీ వాసు కూడా గతంలో ఓ సినిమాలో నటించారనే విషయం ఇప్పుడు బయటకు వచ్చింది.

90s ఫేమ్ మౌళి తనుజ్, శివానీ నాగరం హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా 'లిటిల్ హార్ట్స్'. సాయి మార్తాండ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి ఆదిత్య హాసన్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి కలిసి ఈ చిత్రాన్ని థియేటర్లలో రిలీజ్ చేస్తున్నారు. ప్రమోషన్స్ లో భాగంగా బుధవారం సాయంత్రం హైదరాబాద్ లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. దీనికి హీరో శ్రీవిష్ణు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బన్నీ వాసు నటించిన 'ఆర్య'



సినిమాకు సంబంధించిన వీడియో క్లిప్పింగ్ ని ప్రదర్శించారు.

అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ బండ్రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన 'ఆర్య' సినిమాలో బన్నీ వాసు ఓ సన్నివేశంలో నటించారు. ఆయనతో పాటుగా డైరెక్టర్ వేణు శ్రీరామ్ కూడా కనిపిస్తారు. సినిమా స్టార్టింగ్ లో హీరోయిన్ అను మెహతా తన ఫ్రెండ్ తో కలిసి బీచ్ దగ్గర నిలబడి ఉంటే.. 'వావ్ ఇదిరా గోల్డెన్ సన్ రైజ్' అని ఒకతను అంటే, 'నేను ఆ అమ్మాయిని నిజంగా లవ్ చేస్తున్నాను. మామా.. మీరిద్దరూ డ్రాప్ అయిపోండిరా' అని మరొకతను అంటాడు. అప్పుడే హీరోయిన్ కాలి పట్టీ నీటిలో పడిపోతే.. అల్లు అర్జున్ ఆ పట్టీ కోసం దూకుతాడు. ఆ సన్నివేశంలో హీరోయిన్ ని కామెంట్ చేసింది ఎవరో కాదు.. బన్నీ వాసు, వేణు శ్రీరామ్. 'లిటిల్ హార్ట్స్' ఈవెంట్ లో ఈ విషయాన్ని వెల్లడించారు. ఖాళీగా ఉన్నామని సుకుమార్ తమను ఆ సీన్ లో పెట్టారని బన్నీ వాసు తెలిపారు.

"ఆర్య లాస్ట్ డే షూటింగ్ జరుగుతోంది. షూట్ కి ముగ్గురు ఆర్టిస్టులు రాలేదు. దిల్ రాజు క్యాషియర్ శ్రీధర్, నన్ను, వేణు శ్రీరామ్ అక్కడ ఉంటే.. 'మీరు ముగ్గురూ వేస్ట్ గా పడి ఉన్నారు' అని మా మీద ఆ షాట్ తీశారు. ఆ సీన్ చూసి మా ఆవిడ గట్టిగా తిట్టింది. అందుకే ఆ తర్వాత మళ్లీ కనపడలేదు" అని బన్నీ వాసు తెలిపారు. 'మిత్రమండలి' ప్రమోషన్స్ కోసం తనతో ఓ రీల్ షూట్ చేశారని, కానీ ట్రోల్స్ వస్తాయని ఆ వీడియోని బయటకు రానివ్వలేదని నిర్మాత చెప్పుకొచ్చారు.

# ఓటీటీలోకి 'కూలీ'..



సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ'. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కింగ్ అక్కినేని నాగార్జున విలన్ గా నటించారు. ఆమిర్ ఖాన్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతి హాసన్, రచితా రామ్, సత్యరాజ్ కీలక పాత్రలు పోషించారు. పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ లో ఆడిపాడారు. రరెబా మోనికా జాన్ అతిథి పాత్రలో మెరిసింద్. ఇండిపెండెన్స్ వీక్ లో ఆగస్టు 14న థియేటర్లలో రిలీజైన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ గా నిలిచింది. టాక్ తో సంబంధం లేకుండా వసూళ్లు రాబట్టింది. అయితే ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీలో అలరించడానికి రెడీ అయింది.

సినిమా థియేట్రికల్ రన్ పూర్తవడంతో తాజాగాఓటీటీ స్ట్రీమింగ్ డేట్ అనౌన్స్ చేశారు. సెప్టెంబర్ 11వ తేదీ నుంచి ఈ చిత్రాన్ని ప్రైమ్ లో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. తెలుగు, తమిళ్, మలయాళం, కన్నడ వంటి దక్షిణాది నాలుగు భాషల్లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుందని తెలిపారు. అంటే థియేటర్లలోకి వచ్చిన నెల రోజులకే ఈ చిత్రం ఓటీటీలోకి రాబోతోందన్నమాట. మామూలుగా చిన్న మీడియం రేంజ్ సినిమాలు నాలుగు వారాల్లో డిజిటల్ స్ట్రీమింగ్ కు రావడం మనం చూస్తున్నాం. 'కూలీ' వంటి పెద్ద సినిమాని కూడా నెల తిరక్కుండానే ఓటీటీలోకి తీసుకొస్తుండటం గమనార్హం. (రూ.500 కోట్ల క్లబ్‌లో రజనీకాంత్ 'కూలీ'. ఎన్టీఆర్ 'వార్ 2' వసూళ్లు ఎంతంటే?)

'కూలీ' చిత్రాన్ని సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ భారీ బడ్జెట్ తో రూపొందించారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం సమకూర్చగా.. గిరీష్ గంగాధరన్ సినిమాటోగ్రఫీ నిర్వహించారు. భారీ అంచనాల నడుమ విడుదలైన ఈ పాన్ ఇండియా చిత్రానికి ఆడియన్స్ నుంచి మిక్స్‌డ్ టాక్ వచ్చింది. లోకేష్ కనకరాజ్ కెరీర్ లో వీకెస్ట్ ఫిల్మ్ అని కామెంట్స్ చేశారు. నాగార్జున లాంటి స్టార్ హీరోని ఉపయోగించుకోలేకపోయారని తెలుగు ఆడియన్స్ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అయితే ఈ చిత్రం టాక్ తో సంబంధం లేకుండా కలెక్షన్స్ రాబట్టింది. ప్రపంచ వ్యాప్తంగా రూ.500 కోట్ల కలెక్షన్స్ రాబట్టినట్లు ట్రేడ్ వర్గాలు పేర్కొన్నాయి. దీంతో రూ.500 కోట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

# దేవుడ్నే నమ్మని పూరీ.. స్వామీజీ చెంతకి..



డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్, సీనియర్ నటి ఛార్మీ కౌర్ కలిసి చాలా ఏళ్లుగా సినిమాలు చేస్తున్నారు. ఒకప్పుడు పూరీ దర్శకత్వంలో 'జ్యోతి లక్ష్మి' అనే చిత్రంలో నటించిన ఛార్మీ.. ఆ తర్వాత నిర్మాతగా మారి పూరి కనెక్ట్స్ బ్యానర్ లో సినిమాలు నిర్మిస్తున్నారు. పూరి డైరెక్ట్ చేసే ప్రతీ చిత్రంలోనూ భాగం పంచుకుంటున్నారు. అప్పటి నుంచీ ఎప్పుడు చూసినా ఇద్దరూ కలిసి కనిపిస్తున్నారు. ఎక్కడికి వెళ్లినా ఇద్దరూ కలిసే వెళుతున్నారు. అయితే ఇప్పుడు పూరీ - ఛార్మీ ఆధ్యాత్మిక బాటలో నడుస్తుండటం చర్చనీయాంశంగా మారింది. పూరీ జగన్నాథ్, ఛార్మీ కౌర్ బుధవారం శ్రీ రామానుజాచార్య 'స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ'ని సందర్శించారు. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు చిన్న జీయర్ స్వామిని కలిసి ఆయన ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ విషయాన్ని పూరీ కనెక్ట్స్ టీం సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. "రామేశ్వరరావు, చిన్న జీయర్ స్వామి స్థాపించిన డివైన్ మార్వెల్, స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీని మా డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, నిర్మాత ఛార్మి సందర్శించారు. రామానుజాచార్యుల ఐక్యత, సమానత్వం, కరుణ యొక్క కాలాతీత సందేశం" అని పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా కొన్ని ఫోటోలను షేర్ చేశారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.